



# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 197 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 24 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 197 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 24 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# జగన్ మౌనం... మోదీకి మద్దతివ్వడమే

- జగన్ మౌనానికి అర్థం మోదీకి మద్దతు ఇవ్వడమేనా?: షర్మిల
- డీలిమిటేషన్ పై జగన్ మౌనంగా ఉన్నారని షర్మిల మండిపాటు
- పరోక్షంగా జగన్ డీలిమిటేషన్ కు మద్దతు ఇస్తున్నట్టేనని వ్యాఖ్య
- డీలిమిటేషన్ పై చంద్రబాబు, పవన్ కల్యాణ్ మాట్లాడాలని డిమాండ్



**పెన్ పవర్ డెస్క్:**తన అన్న, వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల మరోసారి విమర్శలు గుప్పించారు. డీలిమిటేషన్ పై జగన్ మాట్లాడకుండా మౌనంగా ఉన్నారని... ఆయన మౌనానికి అర్థం నియోజకవర్గాల పునర్విభజనపై ప్రధాని మోదీకి మద్దతు ఇవ్వడమేనా? అని ఆమె ప్రశ్నించారు. జగన్ మౌనంగా ఉన్నారంటే... పరోక్షంగా డీలిమిటేషన్ కు మద్దతు ఇచ్చినట్టేనని అన్నారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాల పోరాటానికి ఏపీ కాంగ్రెస్ పూర్తి మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు. అందరూ కలిసి ఐక్యంగా పోరాటం చేస్తేనే మోదీకి బుద్ధి వస్తుందని చెప్పారు. డీలిమిటేషన్ పై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మౌనం వహించడం ముమ్మాటికీ రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. డీలిమిటేషన్ పై చంద్రబాబు, పవన్ మాట్లాడాలని డిమాండ్ చేశారు. రాజకీయాలను పక్కన పెట్టి టీడీపీ, జనసేన, వైసీపీ డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా ముందుకు రావాలని కోరారు.

## చిక్కుల్లో టాలీవుడ్ స్టార్ హీరోలు!



- బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్ పై ఫిర్యాదు
- తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ కలకలం
- ఇప్పటికే పలువురు సినీ తారలపై కేసు
- బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్ పై రామారావు అనే వ్యక్తి ఫిర్యాదు
- ఫన్88 బెట్టింగ్ యాప్ కు ప్రచారం చేశారంటూ ఆరోపణ

**పెన్ పవర్ డెస్క్:**బెట్టింగ్ యాప్స్ వ్యవహారంల టాలీవుడ్ లో కలకలం రేపుతోంది. ఇప్పటికే పలువురు సెలెబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి. తాజా గా అగ్రహీరోలు బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్ పైనా ఫిర్యాదు చేసారు. వీరు బెట్టింగ్

వివరాలు 2లో..

## కరీంనగర్ లో కేటీఆర్ కాన్వాయ్ లో అపశృతి

- కరీంనగర్ పర్యటనలో ఉన్న కేటీఆర్
- కానిస్టేబుల్ పద్మజను ఢీకొన్న బీఆర్ఎస్ కార్యకర్త శ్రీకాంత్ బైక్
- పద్మజను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించిన పార్టీ శ్రేణులు



**పెన్ పవర్ డెస్క్:**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు కరీంనగర్ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన కాన్వాయ్‌లో అపశృతి చోటుచేసుకుంది. విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ పద్మజను పార్టీ

వివరాలు 2లో..

## అమృత్ సర్ లో స్వర్ణ దేవాలయాన్ని సందర్శించిన నారా లోకేశ్, బ్రాహ్మణి దంపతులు



- పంజాబ్ లో పర్యటించిన లోకేశ్ కుటుంబం
- స్వర్ణ దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు
- అందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించానన్న లోకేశ్

వివరాలు 2లో..

## భగత్ సింగ్ కు మోదీ, చంద్రబాబు నివాళి



- భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు ఉరికంబం ఎక్కిన రోజు
- 1931 మార్చి 23న వీరిని ఉరి తీసిన బ్రిటీష్ ప్రభుత్వం
- ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుందామన్న చంద్రబాబు
- వీరి పేర్లు వింటేనే గుండె గర్వంతో నిండిపోతుందన్న మోదీ

**పెన్ పవర్ డెస్క్:**స్వాతంత్ర్య సమరవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు ఉరికంబం ఎక్కి ప్రాణత్యాగం చేసిన సంగతి తెలిసిందే. వారు ప్రాణత్యాగం చేసిన షహీద్ దివస్ సందర్భంగా వారికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు. భారత జాతికి స్వేచ్ఛా జీవితాన్ని ప్రసాదించడానికి 23 ఏళ్ల వయసులోనే వీరోచిత పోరాటాలు చేసి యువ

వివరాలు 2లో..

## టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు నాపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు

- అక్రమ వసూళ్ల వ్యవహారంలో విడదల రజనిపై కేసు నమోదు
- ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఈ కుట్రకు కారణమన్న రజని
- గతంలో తన కాల్ డేటా తీసే ప్రయత్నం కూడా చేశారని మండిపాటు

వివరాలు 2లో..



**పెన్ పవర్ డెస్క్:**లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్ యజమానిని బెదిరింపులకు గురిచేసి రూ.2.20 కోట్లు వసూలు చేశారంటూ మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు విడదల రజనిపై సీఐడీ కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో విడదల రజని మీడియాతో

## జగన్, కేసీఆర్ పై సోము వీర్రాజు విమర్శలు



- జగన్ మళ్లీ సీఎం అవుతానని కలలు కంటున్నారన్న వీర్రాజు
- వైసీపీకి 20 శాతం ఓట్లు కూడా రాకుండా చూస్తామని వ్యాఖ్య
- కేసీఆర్ రాత్రిపూట నిద్రపోవడం లేదన్న వీర్రాజు

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ పై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్ర విమర్శలు గుప్పించారు. మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని జగన్ కలలు కంటున్నారని... వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 20 శాతం ఓట్లు కూడా రాకుండా చూస్తామని చెప్పారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వెళతానని జగన్ చెబుతుండటం విడ్డూరంగా ఉందని అన్నారు. 2014లో జగన్ కు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చినప్పటికీ అసెంబ్లీకి వెళ్లలేదని సోము వీర్రాజు గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతిపక్ష హోదా ఇస్తే సభకు వస్తానని అంటున్నారని... జగన్ ది రెండు నాల్కల ధోరణి అని విమర్శించారు.

వివరాలు 2లో..

## ఎవరైనా పంట కాలువల్లో చెత్త వేస్తే రూ.1000 ఫైన్

- స్థానిక ఎమ్మెల్యేగా రఘురామ ప్రకటన
- ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడి
- జరిమానాలతో వచ్చిన డబ్బును కాలువల అభివృద్ధికి వినియోగిస్తామని వివరణ

**పెన్ పవర్ డెస్క్:**పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియో జకవర్గ ప్రజలకు స్థానిక టీడీపీ ఎమ్మెల్యే, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఓ మోస్తరు హెచ్చరిక జారీ చేశారు. ఉండి నియోజకవర్గంలో ఎవరైనా పంట కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్తను వేస్తే వారికి రూ.1000 జరిమానా విధించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

వివరాలు 2లో..



## స్టాలిన్ ప్రస్తుత కథానాయకుడు అయినప్పటికీ... హీరో రేవంత్ రెడ్డే

- డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా జరిగిన సమావేశానికి తెలంగాణ ప్రభుత్వం మద్దతు తెలిపిందన్న కేకే
- ప్రతి రాష్ట్రానికి పార్లమెంట్ లో బలమైన ప్రాతినిధ్యం ఉండాలని వ్యాఖ్య
- అమిత్ షా వంటి వ్యక్తులతో సమస్యలు పరిష్కారం కావన్న కేకే

**పెన్ పవర్ డెస్క్:**డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తూ చెన్నైలో జరిగిన సమావేశానికి తెలంగాణ ప్రభు త్వం పూర్తి మద్దతును ప్రకటించిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు తెలిపారు. డీలిమిటేషన్ వ్యవహారంలో ప్రస్తుత కథానాయకుడు స్టాలిన్ అయినప్పటికీ... హీరో మాత్రం రేవంత్ రెడ్డేనని అన్నారు. హైదరాబాద్ లో

వివరాలు 2లో..



## నితీశ్ కుమార్ మానసికంగా అన్ ఫిట్

- నితీశ్ కుమార్ మానసిక స్థితిపై ప్రశాంత్ కిశోర్ సందేహాలు
- రాష్ట్ర వ్యవహారాలపై అవగాహన లేదని విమర్శలు
- పాలనపై నియంత్రణ కోల్పోయారని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**బీహార్ సీఎం నితీశ్ కుమార్ ఇటీవల ఓ కార్యక్రమంలో జాతీయ గీతాలాపన జరుగుతుండగా, పక్కనున్న వ్యక్తితో పరాచికాలు ఆడడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. జాతీయ గీతాన్ని నితీశ్ కుమార్ అవమానించారంటూ రాజకీయ విమర్శకులు ధ్వజమెత్తారు. ఈ క్రమంలో, మాజీ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిశోర్ కూడా విమర్శనాస్త్రాలు సంధించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మానసిక పరిస్థితిపై సందేహాలు వ్యక్తం చేశారు. నితీశ్ కుమార్ మానసికంగా అన్ ఫిట్ గా కనిపిస్తున్నారని, అటు శారీరకంగానూ అలసిపోయి పాలనా నియంత్రణ కోల్పోయారని వివరించారు. "నితీశ్ కుమార్ ఆరోగ్యం గురించి మొదట మాట్లాడింది ఆయన మిత్రపక్ష నేత సుశీల్ కుమార్ మోదీ. అప్పటి నుంచి

వివరాలు 2లో..

## బీసీలకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన పార్టీ టీడీపీ



- వైసీపీని వీడి టీడీపీలో చేరిన వడ్డెర నేతలు
- గుంటూరులో కార్యక్రమం
- వడ్డెర నేతలకు టీడీపీ కండువాలు కప్పిన పెమ్మసాని

**పెన్ పవర్ డెస్క్:** వడ్డెర సామాజిక వర్గ నేతలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. గుంటూరులో కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమక్షంలో వారు టీడీపీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ, బీసీలకు జాతీయస్థాయిలో రాజకీయ గుర్తింపు తెచ్చిన పార్టీ టీడీపీ అని స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో బీసీలు అన్ని రకాలుగా మోసపోయారని, వైసీపీ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు.

## ఎడిటర్ వ్యూ

# రెడీ అయిపోవాల్సిందేనా?

మాజీ మంత్రి విడదల రజనీపై ఏసీబీ కేసు నమోదయింది. ఆమెను త్వరలోనే అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని తెలిసింది. ఏసీబీ కేసులో విడదల రజనీతో పాటు మరికొందరిపై కూడా కేసులు నమోదయ్యాయి. విజిలెన్స్ అధికారులను పంపించి బెదిరించి యడ్లపాడులోని స్టోన్ క్రషర్ నుంచి 2.20 కోట్ల రూపాయలు విడదల రజనీ బ్యాచ్ వసూలు చేసిందని ఏసీబీ ఆరోపిస్తుంది. రజనీతో పాటు ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతో పాటు మరికొందరిపైన కూడా కేసులు నమోదు చేశారు. అనేక సెక్షన్లకింద నమోదయిన ఈకేసుల్లో ఏ2 నిందితురాలిగా విడదల రజనీ ఉన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇచ్చిననివేదిక ను ఆధారంగా చేసుకుని కేసు నమోదయింది.

**2.20 కోట్లు తీసుకుని...**

2020లో ఈ ఘటన జరిగిందని అధికారులు చెబుతున్నారు. స్టోన్ క్రషర్ ను క్లోజ్ చేయకుండా ఉండాలంటే తమకు 2.20 కోట్ల రూపాయలు చెల్లించాలని బెదిరించడంతో దాని యజమానులు చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావులు రజనీని కలిసి చర్చించారు. తర్వాత రజనీ అనుచరులకు ఆ డబ్బులు చెల్లించినట్లు ఆధారాలున్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. డబ్బులు ఇవ్వడం ఆలస్యమయిందని భావించి, ఆగ్రహించి రజనీ విజిలెన్స్ అధికారుల చేత స్టోన్ క్రషర్ పై దాడులు కూడా నిర్వహించి దాని యజమానులను భయభ్రాంతులకు గురి చేసినట్లు కూడా ఫిర్యాదు అందింది. ఎవరి అనుమతి లేకుండానే విచారణ చేసిన అప్పటి ఐపీఎస్ అధికారి పల్లె జాషువాను కూడా ఈకేసులో నిందితులుగా చేర్చారు.

**బెదిరించి.. దాడులు చేయించి...**

స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి యాభై కోట్ల రూపాయలు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని, నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్రషర్ ను నిర్వహిస్తున్నారని విజిలెన్స్ అధికారుల బెదిరింపులకు దిగారన్నఆరోపణలున్నాయి. దీంతో భయపడిన స్టోన్ క్రషర్ యజమానులు రజనీని కలిసి తమకు జరిమానా పడకుండా సాయంచేయాలని కోరగా, అందుకు ప్రతిగా 2.20 కోట్ల రూపాయలు తీసుకున్నారన్న ఆరోపణలపై ఇప్పుడు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఎఫ్ఐఆర్ లో కూడా విడదల రజనీ ప్రమేయం ఉన్నట్లు పేర్కొన్నారు. దీంతో విడదల రజనీ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లే కనపడుతుంది. పోసాని బెయిల్ పై బయటకు రావడంతో తర్వాత ఇక జైలుకు వెళ్లేది విడదల రజనీ అంటూ సోషల్ మీడియాలో పోస్టింగ్ లు కనపడుతున్నాయి.

# భగత్ సింగ్ కు మోదీ, చంద్రబాబు నివాళి

- **మొదటి పేజీ తరువాయి**

హృదయాలపై చెరగని ముద్ర వేసిన స్వాతంత్ర్య సమరవీరులు అని చంద్రబాబు కొనియాడారు. ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుంటూ వారికి నివాళి అర్పిద్దామని చెప్పారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు ప్రధాని మోదీ కూడా నివాళి అర్పించారు. వీరి పేర్లు వింటే చాలు ప్రతి భారతీయుడి గుండె గర్వంతో నిండిపోతుందని చెప్పారు. ఈ ముగ్గురూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భరతమాత కోసం పోరాడారని అన్నారు. ఈ త్యాగమూర్తులను ఈరోజు దేశం స్మరించుకుంటోందని చెప్పారు. 1931 మార్చి 23న ఈ ముగ్గురినీ బ్రిటీష్ ప్రభుత్వం ఉరి తీసింది. బ్రిటీష్ అధికారి శాండర్స్ ను హత్య చేయడం, పార్లమెంట్ లో బాంబులు వేయడం వంటి కారణాలు చూపుతూ ఈ ముగ్గురినీ ఉరి తాశారు. ఈ ఘటన భారత స్వాతంత్ర్య పోరాటాన్ని తీవ్రతరం చేసింది. వీరి ప్రాణత్యాగాలకు గుర్తుగా ప్రతి ఏడాది మార్చి 23న అమరవీరుల దినోత్సవం జరుపుకుంటారు.

# చిక్కుల్లో టాలీవుడ్ స్టార్ హీరోలు!

- **మొదటి పేజీ తరువాయి**

యాప్స్ కు ప్రచారం చేశారంటూ హైదరాబాద్ పోలీసులకు ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదు అందింది.

రామారావు అనే వ్యక్తి ఈ ఫిర్యాదు చేశారు. ఫన్88 అనే బెట్టింగ్ యాప్ కు బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్ ప్రచారం చేశారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పెద్ద హీరోలు ప్రమోటింగ్ చేయడం వల్ల చాలామంది ఈ బెట్టింగ్ యాప్ లో డబ్బులు పెట్టి పెద్ద ఎత్తున నష్టపోయారని రామారావు వివరించారు.

బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్రాజ్, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్, ప్రణీతలపై ఇప్పటికే కేసులు నమోదవడం తెలిసిందే. పలువురు యాంకర్లు, యూట్యూబర్లు కూడా కేసులు ఎదుర్కొంటున్నారు.

# టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు నాపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు

- **మొదటి పేజీ తరువాయి**

మాట్లాడుతూ సంచలన ఆరోపణలు చేశారు. నరసరావుపేట టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఈ కుట్రకు కారణమని అన్నారు. ఆయన చేస్తున్న వ్యాపార లావాదేవీలకు సహకరించాలని గతంలో తనపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారని... దానికి తాను అంగీకరించకపోవడంతో తప్పుడు కేసులు పెట్టించారని ఆరోపించారు. తనపై అక్రమ కేసులు పెట్టించి, రాజకీయంగా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని రజని అన్నారు. తన కుటుంబాన్ని, జర్మనీలో ఉన్న తన మరిదిని కూడా వివాదంలోకి లాగుతున్నారని మండిపడ్డారు. అంతా తాను చూసుకుంటానని చెప్పి, ఆ తర్వాత తప్పుడు కేసులు పెట్టించారని దుయ్యబట్టారు. కృష్ణదేవరాయలు గతం నుంచే తనపై ద్వేషంతో వ్యవహరిస్తున్నారని అన్నారు.

2020లో వైఎస్ వర్ధంతి సందర్భంగా గురజాల పీఎస్ లో ఆయన అధికారాన్ని తమపై చూపించారని రజని చెప్పారు. తన ఫోన్ డేటాను తీసే ప్రయత్నం కూడా చేశారని... ఒక సిట్టింగ్ ఎమ్మెల్యే కాల్ డేటాను తీసే అధికారం ఎంపీకి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. తనపై కేసు నమోదు చేయడం రాజకీయ కుట్రలో భాగమని చెప్పారు.

# నితీశ్ కుమార్ మానసికంగా అన్ ఫిట్

- **మొదటి పేజీ తరువాయి**

చాలా మంది బీహార్ మంత్రులు ఆయన ఆరోగ్యం గురించి మాట్లాడారు. నేను జనవరి వరకు దీనిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. కానీ బీపీఎస్సీ నిరసనల సమయంలో నితీశ్ కుమార్ మానసిక స్థితి క్షీణించిందని, రాష్ట్రంలో ఏం జరుగుతుందో ఆయనకు తెలియదని నేను గ్రహించాను" అని ప్రశాంత్ కిశోర్ వివరించారు. జాతీయ గీతం ఆలపిస్తుండగా నితీశ్ కుమార్ తన ప్రధాన కార్యదర్శితో మాట్లాడుతున్న వీడియో వైరల్ కావడంతో ఈ విమర్శలు ఊపందుకున్నాయి. జాతీయ గీతాన్ని అవమానించారంటూ ప్రతిపక్ష నేతలు నితీశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నితీశ్ కుమార్ తన మంత్రి మండలిలోని మంత్రుల పేర్లను చెప్పలేరని, ఆయన మానసికంగా దృఢంగా లేరని ప్రశాంత్ కిశోర్ అన్నారు. "నితీశ్ కుమార్ రాజీనామా చేయాలి. ప్రధాని, హోంమంత్రికి నితీశ్ కుమార్ మానసికంగా సరిగా లేరన్న విషయం తెలియకపోవచ్చు. నితీశ్ పరిస్థితిని వారికి తెలియజెప్పాల్సిన బాధ్యత బీజేపీ వహించాలి" అని ఆయన అన్నారు. నితీశ్ కుమార్ నాయకత్వంపై ప్రశాంత్ కిశోర్ గత కొన్ని వారాలుగా గళం విప్పుతున్నారు. రాబోయే ఎన్నికల్లో జేడీ(యూ)ని ఓడించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. నితీశ్ కుమార్‌ను అడ్డుపెట్టుకుని బీజేపీ అధికారాన్ని అనుభవిస్తోందని, ప్రభుత్వ పదవీకాలం ముగిసేలోపు ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసేందుకే మంత్రివర్గ విస్తరణ జరిగిందని ఆయన ఆరోపించారు. అటు, నితీశ్ కుమార్ ప్రవర్తనను ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ ఖండించారు. "జాతీయ గీతాన్ని అవమానించడాన్ని భారతదేశం సహించదు" అని అన్నారు. నితీశ్ కుమార్ నాయకత్వం క్షీణిస్తోందని చెప్పడానికి ఇంతకంటే ఎక్కువ రుజువులు అవసరం లేదని ఆయన ప్రశ్నించారు.

కాగా, నితీశ్ కుమార్ ఆరోగ్యంగానే ఉన్నారని ఆయన కుమారుడు నిశాంత్, జేడీ(యూ) నేతలు కొట్టిపారేశారు. నితీశ్ కుమార్ నూటికి నూరు శాతం ఆరోగ్యంగా ఉన్నారని, మరోసారి ముఖ్యమంత్రిగా పనిచేయగలరని నిశాంత్ పేర్కొన్నారు.

# రుషికొండకు బ్లూ ఫ్లాగ్ హోదా పునరుద్ధరణ... మంత్రి కందుల దుర్గేశ్ స్పందన

**కొన్ని రోజుల కిందట విశాఖ రుషికొండ బీచ్ ను పరిశీలించిన బ్లూ ఫ్లాగ్ జ్యూరీ**

**బ్లూ ఫ్లాగ్ ను పునరుద్ధరిస్తున్నట్టు ప్రకటన**

**సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ లకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి దుర్గేశ్**



విశాఖలోని రుషికొండ బీచ్ కు బ్లూ ఫ్లాగ్ హోదాను పునరుద్ధరించడం తెలిసిందే. బ్లూ ఫ్లాగ్ జ్యూరీ శుక్రవారం నాడు రుషికొండ బీచ్ ను పరిశీలించి, అన్ని అంశాలపై సంతృప్తి వ్యక్తం చేసింది. రుషికొండ బీచ్ కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపును పునరుద్ధరిస్తున్నట్టు బ్లూ ఫ్లాగ్ ఇండియా నేషనల్ ఆపరేటర్ డాక్టర్ శ్రీజిత్ కురూప్ ఓ ప్రకటనలో తెలిపారు. దీనిపై ఏపీ టూరిజం మంత్రి కందుల దుర్గేశ్ స్పందించారు. రుషికొండ బీచ్ కు బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ కోసం కృషి చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలుపుతున్నానని వెల్లడించారు.

ముఖ్యంగా, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని వివరించారు. మరి కొన్ని బీచ్ లకు కూడా బ్లూ ఫ్లాగ్ గుర్తింపు కోసం ప్రతిపాదనలు పంపామని మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు.

# జగన్, కేసీఆర్ పై సోము వీర్రాజు విమర్శలు

- **మొదటి పేజీ తరువాయి**

వైసీపీని ఖాళీ చేయించడమే కూటమి లక్ష్యమని చెప్పారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కూడా వీర్రాజు విమర్శలు గుప్పించారు. కేసీఆర్ తన కుమార్తె కవిత, కుమారుడు కేటీఆర్, అల్లుడు హరీశ్ రావు గురించి ఆలోచిస్తున్నారని... ఆయన రాత్రిపూట నిద్రపోవడం లేదని అన్నారు. తెలంగాణ ప్రజలకు కల్లిబొల్లి మాటలు చెప్పి పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించారని విమర్శించారు.

# ఎవరైనా పంట కాలువల్లో చెత్త వేస్తే రూ.1000 ఫైన్

- **మొదటి పేజీ తరువాయి**

ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే సదుద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని రఘురామ వెల్లడించారు. ఈ జరిమానా ద్వారా వచ్చిన మొత్తాన్ని కెనాల్ డెవలప్ మెంట్ ఫండ్ (కాలువ అభివృద్ధి నిధి)కి జమ చేసి, పంట కాలువలను శుభ్రం చేసేందుకు వినియోగిస్తామని తెలిపారు. అయితే, జరిమానా కట్టే పరిస్థితి రాకుండా ప్రజలందరూ కాలువలను శుభ్రంగా ఉంచుతారని ఆశిస్తున్నానని రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు.

# కరీంనగర్ లో కేటీఆర్ కాన్వాయ్ లో అపశృతి

- **మొదటి పేజీ తరువాయి**

కార్యకర్త శ్రీకాంత్ బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె కాలు విరిగింది. వెంటనే పార్టీ శ్రేణులు ఆమెను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేటీఆర్ ఆరా తీశారు. పద్మజకు వెంటనే మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు.

# స్టాలిన్ ప్రస్తుత కథానాయకుడు అయినప్పటికీ... హీరో రేవంత్ రెడ్డే

- **మొదటి పేజీ తరువాయి**

సభ పెడతామని చెప్పడం దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించి కీలక పరిణామమని చెప్పారు. ఈ సభ రాజకీయ అజెండాను మలుపు తిప్పే అవకాశం ఉందని అన్నారు. డీలిమిటేషన్ అనేది కేవలం పార్లమెంట్ సీట్ల పెంపు గురించి మాత్రమే ఉండకూడదని అన్నారు. జనాభా గణన జరిగిన తర్వాత ప్రతిసారి ఇదే వివాదం తెరపైకి వస్తుందని చెప్పారు. పార్లమెంట్ లో ప్రతి రాష్ట్రానికి బలమైన ప్రాతినిధ్యం ఉండాలని అన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఫెడరలిజాన్ని పూర్తిగా మర్చిపోయారని విమర్శించారు. స్టేట్ లిస్ట్ ను తగ్గించి, సెంట్రల్ లిస్ట్ ను పెద్దది చేశారని మండిపడ్డారు. దీని ఫలితంగా రాష్ట్రాల హక్కులు తగ్గిపోతున్నాయని చెప్పారు. జమ్మూకశ్మీర్, అసోం వంటి ప్రాంతాల్లో సీట్లను పెంచే ప్రయత్నం చేస్తున్నారని... దక్షిణాదికి అన్యాయం జరిగేలా అడుగులు వేస్తున్నారని కేకే మండిపడ్డారు. అమిత్ షా వంటి వ్యక్తుల మైండ్ సెట్ తో సమస్యలు పరిష్కారం కావని చెప్పారు.

# అమృత్ సర్ లో స్వర్ణ దేవాలయాన్ని సందర్శించిన నారా లోకేశ్, బ్రాహ్మణి దంపతులు

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ మంత్రి నారా లోకేశ్ నేడు కుటుంబ సమేతంగా పంజాబ్ లో పర్యటించారు. అమృత్ సర్ లో ఉన్న సిక్కుల సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం స్వర్ణ దేవాలయాన్ని సందర్శించారు. స్వర్ణ దేవాలయంలో లోకేశ్ దంపతులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ... అందరికీ సుఖశాంతులు కలగాలని ప్రార్థించినట్టు తెలిపారు. కాగా, స్వర్ణ దేవాలయ సందర్శన సందర్భంగా లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్ సిక్కు మతాచారాల ప్రచారం తలకు పవిత్రమైన వస్త్రాన్ని కట్టుకుని ప్రార్థనల్లో పాల్గొన్నారు.

# ప్రముఖ గాంధేయవాది పసల కృష్ణభారతి మృతి పట్ల సీఎం చంద్రబాబు స్పందన

**ఈ తెల్లవారుజామున కన్నుమూసిన పసల కృష్ణభారతి**

**హైదరాబాదులోని స్వగృహంలో తుదిశ్వాస విడిచిన వైనం**

**ఎంతో బాధపడ్డానని తెలిపిన సీఎం చంద్రబాబు**

ప్రముఖ గాంధేయవాది పసల కృష్ణభారతి ఈ తెల్లవారుజామున కన్నుమూశారు. ఆమె వయసు 92 సంవత్సరాలు. ఆమె మృతిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబానికి చెందిన పసల కృష్ణభారతి హైదరాబాదులోని స్వగృహంలో తుదిశ్వాస విడిచారని తెలిసి ఎంతో బాధపడ్డానని వెల్లడించారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పసల కృష్ణమూర్తి-అంజలక్ష్మి దంపతుల కుమార్తె అయిన కృష్ణభారతి జీవితాంతం గాంధేయవాదిగా ఉన్నారని, గాంధీజీ బోధించిన విలువలు పాటించారని చంద్రబాబు పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల్లో విద్యావ్యాప్తికి కృషి చేశారని... విద్యాసంస్థలు, గోశాలలకు విరాళాలు సమకూర్చారని వివరించారు. అలాంటి మహనీయురాలు మన మధ్య లేకుండా పోవడం తీరని లోటు అని చంద్రబాబు పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు.




# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


- ఆనాటి వైభవం ఏమాయేను...
- అంతలో ఎంత మార్పు
- రాజకీయ చదరంగంలో పావులు" కదలిక"..!
- అప్పుడు ఆయన... ఇప్పుడు ఈమె..
- వ్యూహం ఒక్కటే " అదే ఇది "







# కల చెదిరింది - కథ మారింది..!

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 22:** రాజకీయ చదరంగంలో ఎత్తులకు పైఎత్తులు వేస్తూ పావులు కదపడమే... నిజజీవితంలో కూడా అంతే ఎదుటివారి ఎదుగుదలను ఓర్వలేక అడ్డంకులు సృష్టించిన వారికి... తాము ఇబ్బందుల్లో పడినప్పుడు ఎలా ఉంటుందో..? ప్రస్తుత విశాఖ జీవీఎంసీ రాజకీయ పరిస్థితి చూస్తే ఎవరికైనా అర్థం అవుతుంది.

నాలుగు సంవత్సరాల క్రితం మేయర్ పీఠాన్ని అధిష్టించడానికి ఆశపడి భంగపడ్డ, అప్పటి కార్పొరేటర్ వంశీకృష్ణ శ్రీనివాస్ వేదన వర్ణనాతీతం, ఆయన్ని చక్రబంధంలో ఇరికించి ఇరుకునపెట్టి, అబాసుపాలు చేసిన రోజులు మరిచిపోలేనివనే చెప్పుకోవాలి. పార్టీ మారిన ప్రజాబలంతో దృఢ సంకల్పంతో అనుకున్నట్టుగానే శాసనసభ్యునిగా విజయం సాధించి తొడగొట్టి నిలిచారు. ఒక ఊరిని వదిలివెళ్లినా మరొక ఊరు ఆదరించింది. ఇదిలా ఉండగా నగర మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి, కలెక్టర్ కు అవిశ్వాస తీర్మానం సమర్పించే వేదికలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొనడం యాదృచ్ఛికమా లేక నాటి సంగతులు కారణమా అన్నది కోటి ప్రశ్నలకు"ప్రశ్నే" సమాధానంగా నిలిచింది.



## పెందుర్తిలో భూ ఆక్రమణపై ధ్వజమెత్తిన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్








**పెందుర్తి, పెన్ పవర్, మార్చి 23 :** భూ అక్రమణపై పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ధ్వజమెత్తారు. జీవీఎంసీ 97వ వార్డు, చినముషిడివాడ సర్వేనెంబర్113 ప్రభుత్వ స్థలము ఆక్రమించి, నిర్మాణాలు జరుగుతున్న స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ పరిశీలించారు కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అయింది. ఇంతవరకు వాళ్ళు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ అమలు చేయలేదని, కానీ ప్రభుత్వ భూములు కబ్జా పథకాలు మాత్రం అమలు చేస్తున్నారన్నారు. మా ప్రభుత్వ హాయంలో సర్వే నెం. 113లో అక్రమాలు తొలగించి, ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు పెట్టారు. ఇప్పుడు అదే సర్వే కూటమి నాయకుల అండదండతో కళ్యాణమండపం నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ అక్రమణ నిర్మాణంపై రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని, లేకపోతే జిల్లాస్థాయిలో ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో 97వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మెంటి మహేష్, నారాయణ రెడ్డి, మహేష్, రజినీ, డి ఎన్ మూర్తి, రఘు, పట్నాయక్, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం జివిఎంసి లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక





- నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి.
- జి.వి.ఎం.సి ఇన్చార్జి కమిషనర్ ఎమ్.ఎన్ హరేంధిర ప్రసాద్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 23 :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయా లలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 మార్చి 24 వ తేదీ సోమవా రం ఉదయం 11.00 గంటల నుండి మధ్యా హ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని నగర మేయరు గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్ హరేం ధిర ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణా ళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీ.వీ.ఎం.సీ విభా గాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజ లు మార్చి 24 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్ర మంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియ పరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలి యచేశారు.

## తైవాన్ లో స్కేటింగ్ పోటీలకు భారత్ తరుపున చైత్రదీపిక



**నర్సీపట్నం, పెన్ పవర్ (మార్చ్ 23 ):**తైవాన్ లో ఈ నెల 24వ తేదీన నుండి 30వ తేదీ వరకు జరుగుతున్న తైవాన్ ఆర్టిస్టిక్ రోలరు స్కేటింగ్ ఓపెన్ కాపిటిషన్స్ లో నర్సీపట్నంకు చెందిన పెదిరెడ్ల చైత్రదీపిక భారత జట్టుకు పలు విభాగాలులో ప్రాతినిత్యం వహిస్తుంది. చైత్రదీపిక జాతీయ స్కేటింగ్ లో గత 59, 60, 61 మరియు 62 నేషనల్ రోలరు స్కేటింగ్ ఛాంపియన్షిప్స్ మరియు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆర్టిస్టిక్ పోటీల్లో ఇప్పటి వరకు 44 పతకాలను కైవసం చేసుకుంది. 2023 లో చైనా లో జరిగిన 19వ ఆసియన్ రోలరు స్కేటింగ్ ఛాంపియన్షిప్ (వరల్డ్ స్కేటింగ్ అసోసియేషన్) లో భారతదేశం తరుపున ప్రాతినిధ్యం వహించి పెయిర్ స్కేటింగ్ లో ఆరు దేశాలకు దీటైన పోటీ యిచ్చి బంగారు పతకం సాధించి దేశానికి ఏంతో పేరు తీసుకొంచింది. ప్రతిభ ఆధారంగా భారత జట్టకు ఎంపికైంది. ఈ ఛాంపియన్షియప్ లో భారతదేశానికి ఎక్కువ పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటాలని పలువురు అధికారులు, ప్రజాప్రతినిదులు, క్రీడా అభిమానులు మరియు కుటుంబసభ్యులు ఆమెకు సూచించారు.

# పార్వతీపురంలో చెత్త... చెత్తే గాని సంపద కాదు...

- చెత్త నుండి సంపద సృష్టి ఉత్తుత్తి మాటలే...
- కానరాని చెత్త శాగ్రిగేషన్ పనులు..
- ఎన్నికల హామీగా మిగిలిన చెత్త డంపింగ్ యార్డ్
- పార్వతీపురం ప్రజలకు కలగా మిగిలిన చెత్త డంపింగ్ యార్డ్ తరలింపు..
- మున్సిపల్ పాలకులు, అధికారుల్లో కొరవడిన చెత్తశుద్ధి
- పార్వతీపురం చెత్త డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...



**కురుపాం / పార్వతీపురం ,పెన్ పవర్, మార్చి -23,** పార్వతీపురంలో చెత్త... చేత్తే గాని సంపద కాదని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. ఆదివారం ఆ పార్టీ ఓబిసి పార్వతిపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, నియోజకవర్గం చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, జిల్లా నాయకులు కోలా కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు, మాజీ కౌన్సిలర్ బొమ్మాలి మోహనరావు, మండల నాయకులు మామిడి చంద్రకుమార్ తదితరులు పార్వతీపురం పట్టణం రాయగడ రోడ్డు లో ఉన్న మున్సిపల్ చెత్త డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పార్టీ ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. ప్రతిరోజు పార్వతీపురంలో తయారవుతున్న సుమారు 15 మెట్రిక్ టన్నుల చెత్తను మున్సిపాలిటీ వృధాగా డంప్ చేస్తుందన్నారు. రాష్ట్రమంతా చెత్త నుండి సంపద సృష్టించేందుకు ప్రభుత్వం ఆపసోపాలు పడుతుంటే పార్వతీపురం మున్సిపాలిటీలో మాత్రం చెత్త నుండి సంపద సృష్టి ఉత్తుత్తి మాటలే అన్నారు. ఎందుకంటే ఇక్కడ తడి చెత్త పొడి చెత్త శాగ్రిగేషన్ కానీ, తడి చెత్త నుండి వర్మి కంపోస్టు లాంటి జీవ ఎరువులు తయారీ గాని కానరావడం లేదు అన్నారు. పార్వతీపురం చెత్త డంపింగ్ యార్డ్ రాజకీయ పార్టీలకు ఎన్నికల హామీగా మిగిలిందన్నారు. పార్వతీపురం ప్రజలకు శాపంగా మారిన చెత్త డంపింగ్ యార్డ్ తరలింపు విషయంలో వైసిపి విఫలమైందన్నారు. దాన్ని ఎన్నికల హామీగా చూపిస్తూ అధికారంలోకి వచ్చిన కూటమి పాలకులు కూడా చెత్త డంపింగ్ యార్డ్ తరలింపులో చొరవ చూపకపోవడం పార్వతిపురం ప్రజల దౌర్భాగ్యం అన్నారు. చెత్త డంపింగ్ యార్డ్ తరలింపు అనేది పార్వతీపురం ప్రజలకు కలగా మిగిలింది అన్నారు. మున్సిపల్ అధికారులు పాలకుల్లో చెత్తశుద్ధి కొరవడిందన్నారు. దీంతో విలువైన సంపద సృష్టించే చెత్త నిరుపయోగంగా మారుతోందన్నారు. ఇది ఇలా ఉండగా చెత్త డంపింగ్ యార్డ్ నెపంతో చెత్త డంపింగ్ యార్డ్ పక్కనే ఉన్న గోప సాగరాన్ని ఆక్రమణకు పాల్పడుతున్నారన్నారు. చెత్త డంపింగ్ యార్డ్ కు పక్కనే ఉన్న గోప సాగరంలో చెత్తను డంప్ చేయడం వలన నీరు కలుషితం అవుతుందన్నారు. దానివలన చేపలకు హాని కలిగి మత్స్యకారులు నష్టానికి గురవుతున్నారన్నారు. పొలాలకు వెళ్లే నీరు సైతం కలుషితం కావడంతో పంటలు పాడవుతున్నాయన్నారు. రాష్ట్రంలో దాదాపు గ్రామాలలో చెత్త నుండి సంపద కేంద్రాలను నిర్వహించి, చెత్తను సంపదగా తయారు చేస్తున్నారన్నారు. కానీ పార్వతీపురం మున్సిపాలిటీలో అందుకు విరుద్ధంగా... చెత్తను చెత్తగానే పరిగణిస్తున్నారు తప్ప... చెత్త నుండి సంపద తయారు చేసే మాట కాన రావటం లేదన్నారు. గతంలో లక్షలాది రూపాయలు డంపింగ్ యార్డ్ తరలింపుకు వృధా చేసిన సందర్భాలు లేకపోలేదన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి పార్వతీపురంలో చెత్తను సంపదగా మార్చాలన్నారు. అలాగే చెత్త డంపింగ్ యార్డ్ తరలింపుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# మూగజీవాలు మృత్యువాత పట్టించుకోని అధికారులు

- సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డి:-






**చింతపల్లి పెన్ పవర్ మార్చి 23:-** చింతపల్లి మండలం లోతుగెడ్డ పంచాయతీ, చెరపల్లిగ్రామంలో మూగజీవాలు గత మూడు వారాలుగాతర చూమృత్యువాత పడుతున్నట్లు అదే గ్రామానికి చెందిన చింతపల్లి మండల సామాజిక కార్యకర్త దేపూరం కూర్మారావు జిల్లా సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డి మాట్లాడుతూ సంబంధిత అధికారులకు మరియు సచివాలయ వెటర్నరీ అధికారికి కూడా రెండు మూడుసార్లు సమాచారం ఇచ్చినప్పటికీ స్పందన లేదని బాధిత గిరిజన పేద రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, డొంకాడ చిన్నారావు రెండు దుక్కిటెద్దులు, దేపూరం రాంబాబు ఒక ఎద్దు, మరియు 9 మేకలు మృత్యువాత పడ్డాయని అదే విధంగా గ్రామస్తులకు తెలియకుండా... చాలామంది రైతులకు సంబంధించిన మూగజీవాలు అడవిలోకి వెళ్ళి మృత్యువాత పడినట్లు తెలిపారని అర్జున్ రెడ్డి అన్నారు .అధికారుల నిర్లక్ష్య వైఖరి వలనే ఇటువంటిసంఘటనలు జరుగుతున్నాయని చెరపల్లి గ్రామ గిరిజన ప్రజలు వాపోతున్నారని అర్జున్ రెడ్డి అన్నారు. నిర్లక్ష్యం చేస్తున్న సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టి, అదే సమయంలో అధికారులు స్పందించి, మూగజీవాలు మృత్యువాత పడకుండా త్వరితగతిన తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు అర్జున్ రెడ్డి తెలిపారు.

# చింతపల్లి శ్మశాన వాటిక అభివృద్ధి

- స్థానిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ,
- సర్పంచ్ దురియా పుష్పలత



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 23:-**చింతపల్లి గ్రామంలో చౌడుపల్లి వెళ్లే మార్గంలో ఉన్న స్మశానవాటిక గత కొన్ని సంవత్సరాలుగా దట్టమైన పిచ్చి మొక్కలు, చెట్లు పెరిగిపోవడం వల్ల లోపలికి వెళ్లి అంత్యక్రియలు చేయడానికి అనుకూలంగా ఉండక పోవడం వల్ల స్మశాన వాటిక ద్వారం దగ్గరలోనే అంత్యక్రియలు జరిపించవలసి వచ్చేది, స్థానిక ఎలక్షన్లలో ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలని ఎన్ ఆర్ జి ఎస్ సమన్వయం తో పంచాయతీ నిధులు కూడా వెచ్చించి సుమారు 450 మీటర్ల సిసి రోడ్డు, దహన క్రియలు జరిపించడానికి షెడ్, మరియు రచ్చబండ మరియు శ్మశాన వాటిక ఎదురుగా ఉన్న పంచాయతీ షెడ్ నుంచి నీటిని అందించడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు ఎంపీపీ కోరాబు అనూషా దేవి, జడ్పీటిసి పోతురాజు బాలయ్యలతో కలిసి స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత పనులు ప్రారంభించడం జరిగింది. ఇందులో తమ వంతుగా జడ్పీటీసీ పోతురాజు బాలయ్య బోరు మంజూరు చేస్తామని అదేవిధంగా ఎంపీపీ కోరాబు అనూష దేవి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ వన్ దాసరి దారలక్ష్మి, 7 వ వార్డు మెంబర్ ఎర్రంశెట్టి వెంకటేశ్వరమ్మ (బుజ్జమ్మ), కో ఆప్షన్ మెంబర్ షేక్ నాజర్ వల్లి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు అప్పారావు జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు దాసరి మత్స్యరాజు, సోషల్ మీడియా కో కన్వీనర్ మధు, సోమరాజు, ముసురుపాము ధారబాబు, నగేష్, దారబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ కళాకారులకు గోపాలపట్నం కళా సేవాపీఠం ఉగాది పురస్కారాలు





- ముఖ్యఅతిథిగా పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 23 :** ఉత్తమ కళాకారులకు గోపాలపట్నం కళా సేవాపీఠం ఉగాది పురస్కారాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పెథకం శెట్టి గణబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్ధ సేవలే ఎవరికైనా మంచి గుర్తింపు తెస్తాయని, అందుకు నిదర్శనం గోపాలపట్నం కళా సేవ పీఠమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు అన్నారు. గోపాలపట్నం కళా సేవవాపీఠం 2025 సంవత్సరపు ఉగాది పురస్కారాల వేడుకల కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా గణబాబు పాల్గొన్నారు. ఎలాంటి స్వార్ధం లేకుండా నిస్వార్ధంగా మన సంస్కృతి, సంప్రదాయాల కళలను ప్రోత్సహిస్తూ కళాకారులను గౌరవించడం వారిని పురస్కారాలతో సత్కరించడం అభినందనీయమని అన్నారు. జిల్లాలోనే ఇలాంటి క్రమశిక్షణ కలిగిన సంస్థ లేదని, విశాఖ జిల్లాకే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ సంస్థకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం ప్రముఖ కార్టునిస్ట్ మరియు గత 35 ఏళ్లుగా జర్నలిస్టు రంగంలో విశేష సేవలు అందించిన గోపాలపట్నానికి చెందిన అనుపోజు అప్పారావుకు ముఖ్య అతిథి చేతుల మీదుగా 2025 ఉగాది పురస్కారంతో ఘనంగా సత్కరించారు. అలాగే వివిధ స్వచ్ఛంద సంస్థల్లో చురుగ్గా పాల్గొంటున్న రైల్వే యూనియన్ ఉపాధ్యక్షులు కొంతం నూకరాజేశ్వరరావుకు, విద్యాసంస్థల అధినేత ఎన్నో ఏళ్లుగా ఎంతోమందికి విజ్ఞానం అందిస్తున్నటువంటి పెద్ద మల్ల నవీన్ కుమార్ కు కూడా ఉగాది పురస్కారాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు, గౌరవ అధ్యక్షులు చందు సుబ్బారావు, అధ్యక్షులు గోరపల్లి బంగార్రాజు, ప్రధాన కార్యదర్శి కొంతం నూకరాజేశ్వరరావు, మాజీ అధ్యక్షులు గోరకల రామదాసు, రైల్వే శ్రామిక యూనియన్ నాయకులు జి శ్రీరామ్మూర్తి, పి జాకబ్ రాజ్ , తెలుగుదేశం నాయకులు అజయ్ బాబు మిద్దె అప్పారావు మొదలగువారు కళా సేవాపీఠం చేస్తున్న సేవా కార్యక్రమాలపై ప్రసంగించారు. కమిటీ సభ్యులు కొప్పిశెట్టి వెంకట్, ఎం. ఎన్ .వి. శ్రీనివాస్, వల్లూరి జగదీష్ చంద్రశేఖర్ ,ముదుపాక శివ ,ఎల్.ఐ.సి. ప్రసాద్ ,బల్ల రమణ, చింతల మల్లేశ్వర ప్రసాద్ మహిళా నాయకులు కంపర రాజ్యలక్ష్మి, నాగలక్ష్మి మొదలగువారితోపాటు పీఠం సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# డా : నగేష్ రెడ్డి కి బెస్ట్ సర్వీస్ అవార్డు..





**కురుపాం, పెన్ పవర్, మార్చి -23,** డా: నగేష్ రెడ్డి కు ఉత్తమ సేవలకు గాను బెస్ట్ సర్వీస్ అవార్డ్ ను ఆదివారం అందుకున్నారు. గజపతినగరం లో జరిగిన లయన్స్ క్లబ్ రీజినల్ సమావేశంలో జోన్ లో ఉన్న ఏడు క్లబ్ ల మీటింగ్ జరిగింది. అందులో భాగంగా లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను సమీక్షించారు. ఇందులో భాగంగా పార్వతీపురం లయన్స్ క్లబ్ చేస్తున్న అనేకరకమైన సేవలను కొనియాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న నేత్ర వైద్య సేవలలో భాగంగా మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు.నగేష్ రెడ్డి చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ అతనికి బెస్ట్ సర్వీస్ అవార్డు ను రీజినల్ చైర్ పర్సన్ సాగి రోహిణి రాజు బహుకరించారు. ఈ కార్యక్రమములో క్లబ్ అధ్యక్షులు నాగభూషణ రావు, కార్యదర్శి బుజ్జి మరియు మంచిపల్లి శ్రీరాములు, ద్వారపురెడ్డి శ్రీదేవి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి రగ్బీ జట్టు ఎంపిక




**టెక్కలి, పెన్ పవర్, మార్చి 23:**టెక్కలిలో శ్రీకాకుళం జిల్లా రగ్బీ అసోసియేషన్ సెలక్షన్స్ ఆదివారం టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సీనియర్స్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్షిప్ కోసం, రగ్బీ ఎంపికలను శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు డొంకన రామకృష్ణ మరియు ప్రధాన కార్యదర్శి పొన్నాడ పార్వతీశం ప్రారంభించారు. మొత్తం టీం 24 మందిని (బాలురు 12 ,బాలికలు 12) ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపికైన క్రీడాకారులు ఉద్దేశించి డొంకన రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మన జిల్లా కి మంచి పేరు తేవాలని తెలియజేశారు. ఈ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ పోటీలు కర్నూలు జిల్లాలో జరుగుతాయని తెలిపారు. ఎంపికైన క్రీడాకారుల కర్నూలు వెళ్లడానికి దుస్తులు మరియు ప్రయాణ ఖర్చులు శ్రీకాకుళం జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు డొంకన రామకృష్ణ ఇవ్వడం జరిగింది. ఈ ఎంపికలో జిల్లా రగ్బీ ఆర్గనైజేషన్ సెక్రటరీ బాడాననారాయణరావు,ఎన్.జనార్ధనరావు,కే.కే.రామిరెడ్డి, రాజా,కాపులరఘునాథరావు,సత్యనారాయణ,శ్యామలరావు ,మోతిలాల్,నారి,సీతయ్య,నర్మదా మొదలగు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డలింపుట్టు గ్రామంలో త్రాగు నీటి సమస్య



**అనంతగిరి పెన్ పవర్ మార్చి23.** డలిం పుట్టు గ్రామంలో తాగునీటి కొరకు కష్టాలు పడుతున్న ఆ గ్రామస్తులు అంటున్న సిపిఎం నాయకులు ఆదివారం సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా వేంగడ పంచాయతీ డలింపుట్టు గ్రామం సందర్శించడం జరిగిందని, సిపిఎం మండల నాయకుడు సివేరి కొండల రావు అన్నారు. ఆయన అందించిన వివరాలు డలింపుట్టు గ్రామంలో గత కొన్నేళ్ళ నుంచి తాగు నీరు లేక డలింపుట్టు గ్రామస్తులు చాలా ఇబ్బందిలకు గురవుతున్నారని, గతంలో కలెక్టర్ కి, పి.ఓ కి గ్రీవెన్స్ లో పిర్యాదు చేయడం జరిగిందని, ప్రయోజనం శూన్య మని అన్నారు. ఎండలు ముదిరి పోతుండడంతో మంచినీటికి ఆ గ్రామస్తులు కటకటలాడుతున్నారు . ఊట గెడ్డలు వెల్లి నీరు సేకరించి సేవిస్తున్నారని, ఎండలు ముదురి పోతుండటంతో ఊటలు ఎండి పోతున్నాయని, గ్రామీణ మంచినీటి పథకం అధికారులు గ్రామాల్లో జాడలేదు, అసలు అధికారులు ఎవరో గ్రామస్తులకు నేటికీ తెలీదు, వేసవి కాలంలో మన్యంలో అధికంగా తాగునీటి కొరత ఉంటాది గ్రామీణ నీటి పథకం అధికారులు గ్రామాల్లో సందర్శించకుండా ఆఫీసులకే పరిమితం అవుతున్నారా ఆఫీసులో కూడా దర్శనం ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతుందని, తక్షణమే గ్రామీణ నీటి పథకం అధికారులు డల్లింపుట్టు గ్రామాన్ని గుర్తించి మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలంటూ వీరు డిమాండ్ చేశారు. గ్రామంలో గతంలో సోలార్ వాటర్ సౌకర్యం ఉండేదని, ఆ సోలార్ మూలకు చేరీ కొన్నేళ్ళుఅయ్యిందని, గ్రామీణ నీటి పథకం అధికారులకు మరా మ్మతులు చేయించండి పలు మార్లు వారి దృష్టిలో పెట్టినా ప్రయోజనం శూన్యం మన్నారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా మంచినీటి కోళ్లాయిలు మంజూరు చేసి డల్లింపుట్టు గ్రామానికి మంచి నీటి సమస్య తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాంగి రాజారావు. చప్పి సింహాద్రి. పాంగి. రామన్న. పాంగి రమేష్, పాంగి సుమిత్ర, పాంగి వరలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ఆశయాలను కొనసాగిస్తాము

- భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలి
- భగత్ సింగ్ జయంతి వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి
- భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు




**పాడేరు,పెన్ పవర్ మర్చి 23.**అల్లూరి జిల్లాలో స్వాతంత్ర సమరయోధులు,విప్లవ యువకిశోరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్,ల 94వ వర్ధంతిని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా కార్యాలయం పాడేరులో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు,ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి,
కె.రాజశేఖర్,అధ్యక్షులు
వి.కృష్ణ పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్,ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థి,యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు,అతి చిన్న వయసులో దేశ సంపూర్ణ స్వాతంత్ర ఉద్యమం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు,నాడు స్వేచ్ఛ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం,లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్,లని గుర్తు చేసుకున్నారు,నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం రాజకీయ స్వలాభం కోసం కులాలకు,మతాలకు మధ్య చిచ్చు పెడుతూ
పబ్బం గడుపుతున్నారని అన్నారు,యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్ర ఉద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనదని అలాంటిది నేడు మన దేశంలోని ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటువంటి కుట్రను బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పన్నుతోందని అన్నారు, దేశానికి వెన్నెముక లాంటి రైతులను సైతం ఆందోళన బాట పట్టే విధంగా చేసిన ఘన చరిత్ర బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు,బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్,యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థులను, యువకులను చైతన్య పరిచి నిరంకుశవైఖరితో నడుస్తున్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి వర్ధంతిలను అధికారికంగా జరపాలని అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జగదీష్ కె.ఇందు,జి.అనుష,
కె.నయోమి,కె.ఎల్లిషా,జి.గౌరీ, ఎస్.హేమ,తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజలు పోరాటాల్లోకి రావాలి

- జాతీఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం మతసామరస్యం వర్ధిల్లాలి
- భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్,94 వ వర్ధంతికి పూల మలతో నివాళి
- సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస



**పాడేరు, పెన్ పవర్ మర్చి 23.**అల్లూరి జిల్లా పాడేరు కేద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా చిత్ర పట్టానికి పులదండలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పత్రిక విలేకరుల సమావేశంలో అప్పలనరస మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల్లోనూ విప్లవ అగ్రశ్రేణికి చెందిన వారిలో భగత్ సింగ్ ఒకరు,భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్,లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని అన్నారు.భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలను మార్క్సిస్టు సమాజాన్ని జోడించి విశ్లేషించిన మహ మేధావులను దేశం కోల్పోయిందని తెలిపారు. యువత ఉద్యమ స్ఫూర్తి తో దేశ రక్షణకై పోరాడాలని అన్నారు.దేశం ఎదురుకుంటూన ఉన్మాదం ప్రమాదకరమైనది.మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే భారత దేశం యొక్క గొప్పతనాన్ని కీర్తించారు. జాతీయ వాదం పేరుతో దేశంలో మత సామరస్యానికి ప్రమాదం తెచ్చారని పాలకుల అవినీతి అక్రమాలపై యువత ప్రశ్నించాలని కోరారు. సహజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తున్న పాలకుల విధానాలను వ్యతిరేకించాలని భారత రాజ్యాంగం రక్షణకు ప్రజా ఉద్యమాలు పెరగాలని అప్పుడే భగత్ సింగ్ కు అర్పించే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.సుందరరావు, దాస్,చిన్నారావు,రావణం, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి సమన్వయకర్త దేవన్ కు ఘన సన్మానం



**గాజువాక పెన్ పవర్, మార్చి 23:**పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త తిప్పల దేవన రెడ్డిని 69 వ వార్డు తుంగ్లాం గ్రామానికి చెందిన ఈతలపాక మంగరాజు ఆధ్వర్యంలో 69వ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , నాయకులు గాజువాక నియోజవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తిప్పల దేవన రెడ్డి ని ఘనంగా సన్మానించారు . దేవన రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టిన నుండి గాజువాక మాజీ శాసనసభ్యుడు తిప్పలు నాగిరెడ్డి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తు పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ, దేవన్ రెడ్డి చేసిన సేవలు గుర్తించి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గాజువాక వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని ఇప్పుడు దేవన్ రెడ్డి ఆధ్వర్యంలోని ఇప్పుడున్న ఎన్డీఏ కూటమి నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాన్ని గాజువాక నియోజవర్గం ప్రజలకు తెలియపరిచి వచ్చే 2029 ఎన్నికల్లో దేవన రెడ్డి నాయకత్వంలో గాజువాక నియోజకవర్గ అభివృద్ధి బాటలో తీసుకువెళ్తారని మేము ఆశిస్తున్నాం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దేవన్ రెడ్డి గారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారిటిపూడి పరదేశి, 69 వార్డ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈతలపాక మంగరాజు , పెట్టు అప్పారావు , పెట్టు అప్పలరాజు, పెట్టు నవీన్, బి చంద్రశేఖర్, రంగా, అనపర్తి ఈశ్వరరావు, వసంత్, డి అప్పలరాజు, అనిల్ కుమార్, హుస్సేన్, పైడికొండ, ఉదయ్ కుమార్, ప్రవీణ్, చిన్న తదితరులు పాల్గొన్నారు

# సాగర్ తీరాన ఆధ్యాత్మిక శోభ







**అంగరంగ వైభవంగా శ్రీవెంకటేశ్వర కళ్యాణం**

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 23**:గురజాడ కళాక్షేత్రాలో శ్రీ వెంకటన్నమాచార్య సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలోశనివారం శ్రీనివాసకళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు.

సీతారామచార్యులు ప్రవచనంతో గోవింద నామస్మరణతో ప్రాంగణం మారుమ్రోగింది.

భక్తి మార్గంలో రథసారథులు గా అన్నమయ్య సేవలో నిస్వార్ధంగా తమ సమయాన్ని అంకితం చేస్తూ సంస్కృతి, సంప్రదాయాలకు వారధులుగా నిలుస్తున్న మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవసందర్భంగా చిరు సత్కారాలు

శ్రీ వెంకటన్నమాచార్య సేవ ట్రస్ట్ నిర్వహించారు. ఇందులో భాగంగా నగరంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న స్త్రీ మూర్తులకు కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఈవో శోభారాణి, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపల్ సంధ్యాదేవి, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జయదేవీ, బ్యాడ్మింటన్ నేషనల్ ఛాంపియన్ మరియు కార్పొరేటర్ ఉషశ్రీ పెద్ది శెట్టి, సరిపల్లి భాస్కరమ్మలకు అన్నమయ్య విశిష్ట సేవ పురస్కారాలతో గౌరవించారు.

ట్రస్ట్ చీఫ్ డైరెక్టర్ సునీత కొటారిని విశిష్ట సేవ రత్న బిరుదుతోఅన్నమయ్య 12వ తర%శీ% వంశీకులు తాళ్లపాక స్వామి దంపతులు పురస్కారం అందించారు. అనంతరం

మహిళలకు వివిధ ఆట పోటీలు బహుమతి ప్రధానోత్సవాలు నిర్వహించి అన్నమయ్య సేవకు సహకారం అందిస్తున్న సుమారు 300 మంది టీం లీడర్లు ను సత్కరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్, ఈ సందర్భంలో మాట్లాడుతూ

ఇంత విశిష్ట సేవలు అందించడం కేవలం అన్నమాచార్య సంస్థకు మాత్రమే చెల్లిందని ట్రస్ట్ సభ్యులను కొనియాడారు. కార్యక్రమంలో లీడర్ రమణమూర్తి

అన్నమయ్య సేవ టీం లీడర్లు మానేపల్లి లక్ష్మి, విజయ, నాగలక్ష్మి, సుమ మరియు టీం లీడర్లు సహకారం అందించారు కార్యక్రమానికి సహకారం అందించిన దాతలు అందరిని తాళ్లపాక స్వామీజీ సత్కరించారు.

# విద్యుత్ సమస్యను పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

వార్డు పర్యటనలో ఎలక్ట్రికల్ ఏఈ తో రాష్ట్ర కార్యదర్శి బోండా



**గాజువాక పెన్ పవర్, మార్చి 23:** వార్డ్ పర్యటనలో భాగంగా టీజేఆర్ నగర్లో వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం పర్యటించారు . టీజేఆర్ నగర్ లో ఎప్పటినుంచో విద్యుత్ సమస్యతో ఇబ్బంది పడుతున్న వారికి ఎలక్ట్రికల్ ఏఈ సమక్షంలో వారి సమస్యలను వివరించడం జరిగింది. వార్డ్ కార్పొరేటర్ మాట్లాడుతూ వారి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అనంతరం వారికి ఒక సామాజిక భవనం ఏర్పాటు చేయాలని మరియు డ్రైన్లను మరమ్మత్తులు చెయ్యాలని కార్పొరేటర్ కి స్థానికులు వినతి పత్రం సమర్పించారు .ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సీనియర్ నాయకులు పావడ రమణమూర్తి, వై భాస్కరరావు, రాజు, భీముడు, సింహాద్రి, వెంకటేష్, రాము, టీజేఆర్ నగర్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనధికారికంగా మద్యం నిల్వ చేసిన వారిపై పోలీసుల ఉక్కు పాదం





**గాజువాక, పెన్ పవర్, మార్చి 24:** గంగవరం గ్రామం, జాలరిపల్లిపాలెం లో మద్యం నిల్వచేసిన ఉమ్మిడి అప్పలరాజు, తండ్రి పేరు ధనరాజు, వయస్సు 31 సం,,లు, వాడబలిజ కులం చెందినవాడనని డోర్ నెంబర్15-2-102, జాలారిపల్లిపాలెం, గంగవరం నివాసం ఉంటున్నాడని, అధికారికంగా మద్యం నిల్వ చేశాడని సమాచారం తెలుసుకున్న న్యూపోర్ట్ పోలీసు 180 ఎంఎల్ 31 మద్యం సీసాలను మెరుపు దాడిలో స్వాధీనం చేసుకుని నిందితుడు ని అదుపులోకి తీసుకున్నారు.

భానోజితోట, పెదగంట్యాడ లో ఒక ముద్దాయి మద్ది మంగ లక్ష్మి భానోజితోట, విశాఖపట్నం వద్ద నుండి న్యూపోర్ట్ పోలీసులు 180 ఎంఎల్ 6 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకోండి అదుపులో తీసుకున్నారు .

# కూటమి హయాంలోనే గ్రామాల్లో కల్వర్టులు,సీసీ రోడ్ల నిర్మాణాలు.....

జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర.....



**నాతవరం పెన్ పవర్ (మార్చి 23):** కూటమి హయాంలోనే గ్రామాల్లో కల్వర్టులు,సీసీ రోడ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. ఆదివారం నాతవరం మండలం ఎంబి. పట్నం వద్ద రూ.8లక్షల నిధులతో జరుగుతున్న కల్వర్టు, సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కానీ కూటమి హయాంలో ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ పట్టిందన్నారు. సీసీ రోడ్లు లేని గ్రామాలుగా తీర్చిదిద్దటమే కూటమి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ఈశ్వరరావు, ఎఇ వెంకటేశ్వరమ్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివాజీ, పారిశ్రామిక వేత్త వెలగా వెంకటకృష్ణరావు, జనసేన నాయకులు గుడివాడ అసెన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ లో చేరికలు



- జన సేన పవన్ కళ్యాణ్ అధ్యక్షన
- 100 స్ట్రైక్ రేటు తో దూసుకుపోతుంది
- జనసేన పార్టీలో చేరిన వైస్సార్సీపీ రాష్ట్ర
- యువజన విభాగం జనరల్ సెక్రటరీ మరోజు శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 23** :విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ లో చేరికలు
ఆదివారం 38 వ వార్డుకు చెందిన విశాఖ నగర బంగారు వెండి వార్తక సంఘం అధ్యక్షులు మా రోజు శ్రీనివాస్ జనసేన పార్టీలో చేరారు, శ్రీనివా స్ తో పాటు ఈదలాడ శివాజీ, వాడుగురి వేణు, దార్ల ప్రసాద్, లాక్కోజు శ్రీను, కూరకాల కొండబా బు, మద్ది రాజు, మారుతీ, బుజ్జి, శ్రీను, సామో జు శ్రీను, దల్లి శ్రీనివాసరావు,పెద్దగాడి మన్మథ రావు న్యాయవాది ,సౌత్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు, వంశీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ, కూట మి లో స్వేచ్ఛ ఉంటుంది, వైసీపీ లాగా కండిష న్స్ ఉండవు,త్వరలో జనసేన లో చేరిందుకు మరింత మంది ఇంకా ఉత్సా హం గా ఎదురు చూస్తున్నారు.ప్రజా పాలన రాష్ట్రం లో నడు స్తుంది ఎక్కడ ఎన్నికలు జరిగి న పవన్ కళ్యాన్ మ్యానియా నడుస్తుంది జన సేన పవన్ కళ్యాణ్ అధ్యక్షన 100 స్ట్రైక్ రేటు తో దూసుకు పోతుం ది. అన్నారు.

ఈ కార్యక్రమం లో సౌత్ పాయింట్ ఆఫ్ కాంటా క్ట్ శివప్రసాద్ రెడ్డి, 38వ వార్డ్ జనసేన పార్టీ అ ధ్యక్షులు అనుపోజు వెంకట అరుణ్, 38 వ వార్డ్ నాయకులు సత్యనారాయణ, శ్రీకాంత్, మహి ళా నాయకురాలు శ్రావణి, 27 వార్డ్ అధ్యక్షులు గుండు సురేషబాబు,34వ ఇంచార్జి నారా నాగే శ్వరావు, 35 వార్డ్ ఇంచార్జి శ్రీనివాసరావు, 42 వ వార్డ్ ఇంచార్జి మర్రివేముల శ్రీనివాస్ మరియు జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు,



# సాగులో లేనివారికి పాస్ బుక్కులా!





- రెవెన్యూ అధికారులకు ఏదైనా సాధ్యమేనా?
- సాగులో ఉన్న ఆదివాసులకు అన్యాయం..
- అమెరికాలో ఉన్న ఎన్నారై కి న్యాయం..
- తెరవెనుక కథ నడిపిన సూత్రధారి ఎవరు?

**గొలుగొండ, పెన్ పవర్ (మార్చ్ 23)** :రాజు తలుచుకుంటే దేనికి కొదవ ఉండదని నానుడి నర్సీపట్నం డివిజన్ గొలుగొండ మండల రెవెన్యూ అధికారులు చేసి చూపించారు. గదబపాలెం ఆదివాసులు సాగులో ఉన్న 35 ఎకరాల భూమిలో 23 ఎకరాలు ఎన్నారై అంటే అమెరికాలో నివాసముంటున్న వ్యక్తి పేరిట గొలుగొండ రెవెన్యూ అధికారులు మ్యూటిషన్ చేయడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ భూమిపై ఇతర వ్యక్తులకు ఎటువంటి పాస్ బుక్కులు మంజూరు చేయడానికి కుదరదని ఈ భూమిలో పివిటిజీలే సాగులో ఉన్నారని తేల్చి చెప్పి నర్సీపట్నం గత ఆర్డీవో, కలెక్టర్ కు నోట్ పంపించడం జరిగిందని గిరిజనులు చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ భూములు అమెరికాలో నివాసం ఉంటున్న వ్యక్తి పేరిట మార్చేందుకు ప్రయత్నాలు జరిగినప్పటికీ ఫలించలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక 35 ఎకరాలు పివిటీజీల సాగులో ఉన్న భూమిలో 23 ఎకరాలు ఎన్ఆర్ఐ పేరిట పాస్ బుక్కులు మంజూరు చేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది. దీని వెనుక సూత్రధారులు ఎవరు? ఎంత స్థాయి లో చేతులు మారాయి అన్నది ఇప్పుడు హాట్ టాపిక్గా మారింది. ప్రభుత్వంలో ఉన్న నాయకులు అధికారులపై ఒత్తిడి చేసి పని కానిచ్చారు అని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ భూమి వ్యవహారం పై గతంలో గిరిజనులు ధర్నా చేయడంతో ఎస్టీ కమిషన్ రావడం జరిగింది. ఈ భూమి గిరిజనులుకే చెందుతుందని ఆరోజు పాడేరు సబ్ కలెక్టర్ నర్సీపట్నం ఆర్డీవో సమక్షంలో ఎస్టి కమిషన్ తెలిపింది. అయితే ఇక్కడ పీవీటీజీలకు జరుగుతున్న అన్యాయం గురించి కలెక్టర్ దృష్టికి గిరిజన సంఘం తీసుకెళ్లడం కూడా జరిగింది. అయినప్పటికీ గొలుగొండ రెవెన్యూ అధికారులు ఇంత సాహసానికి ఒడిగట్టారని, దీనికి కారణం ఏమిటి అన్నది ఇక్కడ ప్రశ్నగానే మిగిలిపోయింది.

గదబపాలెం ఆదివాసులు సాగులోనే ఉన్నారని, ఈ భూమిపై హక్కు వారికే చెందుతుందని, 2022 జనవరి 3వ తేదీన నర్సీపట్నం ఆర్డీవో జిల్లా కలెక్టర్ కు నోటు పంపించారు. ఈ భూమిపై ఇతరులకు ఎటువంటి పాస్ బుక్కులు ఇవ్వడానికి చెల్లదని స్పష్టం చేయడం జరిగిందని ఆ నోట్ లో ఉంది . అయితే ఆదివాసీ సంఘం పలు వాదనలు తెరమీదకి తీసుకొస్తూ ఎన్నో ఏళ్ల నుండి వివాదంలో ఉన్నట్టు రెవెన్యూ అధికారులందరికీ తెలిసినప్పటికీ, 2025 ఫిబ్రవరి 24న రెవెన్యూ అధికారులు అమెరికాలో నివాసముంటున్న వ్యక్తి పేరిట పాసుబుక్కులు మంజూరు చేయడంపై ఆదివాసీ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా సొంత భూమి ఉన్న వారే పాస్ బుక్కులు కోసం వెళ్తే ఆధార్ కార్డు ఉన్నాదా, మీరు బతికున్నారా, చనిపోయారా, లీగల్ హయిర్ ఉందా బతికున్నట్టు సర్టిఫికెట్ లేక చనిపోయిన సర్టిఫికెట్ తేవాలని అన్ని ఉంటే నా మనస్సు బాగోలేదని చెప్పి ముప్పతిప్పలు పెడుతున్న రెవెన్యూ అధికారులు ఎక్కడో అమెరికాలో ఉంటున్న వ్యక్తులకు, ఇక్కడ గదబపాలెం ఆదివాసుల సాగులో ఉన్న భూమిపై పాసుబుక్కులు ఎలా మంజూరు చేశారని మిలియన్ డాలర్ల ప్రశ్న. అయితే పాసుబుక్ మంజూరు సమయంలో ఇక్కడ గొలుగొండ రెవెన్యూ శాఖలో వీఆర్వో, ఆర్ఐ తో పాటు అందరికీ కూడా పీవీటీజీల సాగులోనే భూములు ఉన్నాయని , ఈ భూమి పై ఎప్పటినుండో వివాదాలు ఉన్నాయని తెలిసినప్పటికీ ఎంఆర్ఓ మ్యూటిషన్ ఏ విధంగా చేశారని అజయ్ కుమార్ ప్రశ్నిస్తున్నారు. పంచాయతీకి ఎటువంటి సమాచారం లేకుండా ఇక్కడ గిరిజనులకు మోసం చేస్తూ ఈ భూ బదలాయింపు జరగడం వెనుక ఎవరి హస్తముంది అన్నది పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తే బట్టబయలవుతుందని సంఘ సభ్యులతోపాటు సర్పంచ్ కూడ డిమాండ్ చేస్తున్నారు.



కూటమి ప్రభుత్వ నాయకులు గదబపాలెం ఆదివాసులకు అన్యాయం చేయడానికి పూనుకున్నారని ఈ చర్యబట్టి తెలుస్తోందని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ సంఘం సలహాదారుడు అజయ్ కుమార్ తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఈ విషయమై వెంటనే కలెక్టర్ స్పందించి తక్షణమే చర్యలు తీసుకొని గదబ ఆదివాసులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా అమెరికాలో ఉంటున్న వ్యక్తి పేరిట మంజూరు అయినా పాసుబుక్కులు రద్దు చేయాలని సంఘం డిమాండ్ చేస్తుంది. రెవెన్యూ అధికారులు తమ తప్పును తెలుసుకొని మంజూరు చేసిన పాసుబుక్కులు వెనక్కి తీసుకోవాలని , గిరిజనులకు మోసం చేసినా తహసీల్దార్ ను వీఆర్వో ను సస్పెండ్ చేయాలని, లేనియెడల తీవ్రస్థాయిలో ఉద్యమం తప్పదని బాధ్యులైన వారిని బయటకు లాగే వరకు మేము విశ్రమించుబోమని, అలాగే గిరిజనులకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర లోకాయుక్తకు, విజిలెన్స్ మరియు సిఐడి అధికారులకు ఫిర్యాదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనేంతవరకు పోరాటం సాగిస్తామని ఆదివాసి సంఘ సభ్యులు తెలుపుతున్నారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ పై అఖిలపక్షం తీవ్ర ప్రతిఘటన



**గాజువాక పెన్ పవర్, మార్చి 23**
విశాఖ ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొత్త గాజువాక నుండి కూర్మన్నపాలెం వరకు జరిగిన ఉపాధి రక్షణ యాత్రకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వైయస్ఆర్సీపీ వ్యతిరేకమన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి పునరుద్ఘాటించారు.

విశాఖ ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొత్త గాజువాక నుండి కూర్మన్నపాలెం వరకు జరిగిన ఉపాధి రక్షణ యాత్రలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమని, మెడికల్ టెస్టుల పేరుతో కాంట్రాక్టు కార్మికులను తొలగించడం దారుణమని, తొలగించిన కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని అన్నారు.

## పేవీటీజీ గ్రామాలకు రహదారుల కొరత మంచినీటి కొరత తీర్చలేని కేంద్ర రాష్ట్ర. ప్రభుత్వాలు.





**అనంతగిరి పెన్ పవర్ మార్చి 23.** అనంతగిరి మండలంలో పీవీటీజీ గ్రామాలకు రోడ్ల కొరత, మంచినీటి కొరత తీర్చలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంటున్న అనంతగిరి జెడ్పిటిసి దీసరి గంగరాజు, అనంతగిరి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, టొకూరు పంచాయతీ సర్పంచ్ కిల్లో మోస్య అన్నారు. సిపిఎం పార్టీ తలపెట్టిన ప్రజా చైతన్య యాత్ర లో భాగంలో కొండిభ పంచాయతీ లో నడిమి వలస, డుంబ్రి వలస గ్రామాలకు ఆదివారం సందర్శించడం జరిగిందని, గ్రామస్తులు పలు సమస్యలు తెలపడం జరిగిందని ప్రధానంగా రోడ్డు సౌకర్యం కల్పించాలంటు తెలిపారు. ప్రధానంగా తాగునీటి అధికంగా ఉందని, పొలాల్లో ఊటనీటి ని సేకరించి సేవిస్తున్నారని, ఊట నీరు సేవించడంతో అనేక రోగాల భారీన పడి ఆసుపత్రి పాలవుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పీవీటీజీ ల కు పలు సంక్షేమ పథకాలు ప్రకటిస్తున్నామని గొప్పలు గుప్పించడమే తప్పా ఎటువంటి, అభివృద్ధిలో మాత్రం శూన్యమని, ప్రధానంగా తాగునీటి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే మండలంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఉన్నట్టా లేనట్టా అంటూ జడ్పిటిసి గంగరాజు, సర్ స్పాంజ్ మస్య ప్రశ్నిస్తున్నామని అన్నారు త్రాగునీటి కొరకు వేసవి సమీపించడంతో పలు గ్రామాల్లో తాగునీటి సమస్య అధికంగా ఉందని ఆర్డబ్ల్యూ అధికారులు పర్యవేక్షణ లోపంతో నడింపల్స డుంబ్రవలస గ్రామాలకు త్రాగునీరు పెద్ద సమస్యగా మారిందని ఆర్డబ్ల్యూఎస్ అధికారులపై వీరు మండిపడ్డారు తక్షణమే ఆర్డబ్ల్యు అధికారులు స్పందించి నడింవలస డుంబ్రవలస గ్రామాల సందర్శించి ఈ గ్రామాలకు మంచినీటి సమస్య తక్షణమే తీర్చాలని వీరు డిమాండ్ చేశారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో పోర్టు హాస్పిటల్ ను కాపాడుకుందాం

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, మార్చి. 23** :పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ అపాలని రిలే నిరాహారదీక్షలు 174 వ రోజు సిఐటియు పోర్టు యూనియన్ కార్యదర్శి కె సత్యనారాయణ దీక్ష లో కూర్చున్న వారికి పూల్ దండలు వేసి ప్రారం బించారు.భగత్ సింగ్ చిత్రపటానికి పూలు మా




లేసి నివాళులర్పించారు.మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో హాస్పిటల్లో ప్రైవేటీకరణ అవ కుండా అడ్డుకుంటాం.విశాఖపట్నం అభివృద్ధి అవ్వడానికి పోర్టే కారణం, వేల కోట్లు రిజర్వ్ ఫ్రెండ్స్ ఉన్నాయి. విశాఖ జిల్లాలో ఉన్న అన్ని సంఘాల్ని మద్దతుని కూడగడతాం. ఇతర పబ్లిక్ సెక్టార్, అసంఘటిత కార్మిక సంఘాలను మద్దతు కూడగట్టేందుకు కృషి చేస్తాం.పోర్టు ల్యాండ్ లార్డ్ బ్యాంకులో తనకా పెట్టి అప్పులు తీసుకొచ్చి పెడతారు. డబ్బులు ఎవరు పెట్టరు అటువంటిది మన పోర్ట్ దగ్గరే సొంత నిధులు వేల కోట్లు ఉన్నాయి. ఈరోజు విశాఖపట్నం అ భివృద్ధి అవ్వడానికి పోర్టు చాలా కీలకమైంది ప్రారంభం ఒకప్పుడు చిన్న గ్రామంలో ఉండే విశాఖను మహానగరంగా పెరగడానికి పోర్టే కారణం. ఈ సంవత్సరం 800 కోట్లు,గత ఏడాది 386 కోట్లు లాభాలతో నడుస్తుంది.ప్రస్తుతం కూడా 171.42కోట్లు వివిధ పన్నుల రూపంలో కట్టడం జరుగుతుంది. పోర్ట్ రక్షించుకునే వరకు పోరాటం కొనసాగుతున్న తెలుపుతున్నారు.ఆదివారం దీక్ష లో త్రినాధరావు, సిహెచ్ నాయు డు,వెంకటేశ్వరరావు భాస్కరరావు ఉమామహే శ్వరరావు రాఘవులు తదితరులు పాల్గొన్నారు

## సర్వాంగ సుందరంగా పీఎం పాలెం క్రికెట్ స్టేడియం









**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 23:**ఢిల్లీ క్యాపిటల్స్ వెర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరుగునున్న ఐపీఎల్ 20 ఒవర్స్ ఆట ప్రాక్టీస్ కోసం ఆదివారం పీఎం పాలెం ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం కు ఆటగాళ్లు భారీ బందోబస్తు నడుమ చేరుకున్నారు.

వారిని తిలకించేందుకు ప్రధాన ద్వారం వద్ద అభిమానులు కేరింతల కొడుతూ స్వాగతం పలికారు.స్టేడియం మొత్తం భద్రత అధికారులు స్వాధీనంలో చేసుకున్నారు. స్టేడియం చుట్టూ భారీకేడ్లను ఏర్పాటు చేశారు,

## లక్ష్మీనగర్ హెడ్మాస్టర్ ఆధ్వర్యంలో ఎంపీపీ విద్యార్థుల ఆటవిడుపు





**గోపాలపట్నం, పెన్ పవర్, మార్చి 23 :** జీవీఎంసీ 91వ వార్డు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లక్ష్మీనగర్ విద్యార్థులు 28 మందికి ప్రధానోపాధ్యాయుడు ఎం మోహన్ రావు ఆటవిడుపుగా ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కు మరియు వుడా పార్కుకు తీసుకువెళ్లారు. విద్యార్థులు జూలో జంతువులను పక్షులను చూసి, చాలా ఆనందించారు. ఉడా పార్కులో ఆట వస్తువులు బాగా వినియోగించారు. ఉయ్యాలలో ఊగారు ఇసుక దెబ్బలపై ఆటలు ఆడారు అనంతరం ఇళ్లకు చేరుకున్నారు. పిల్లల వెంట కొంతమంది తల్లులు కూడా వెళ్లారు.

## భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ల 94 వ వర్ధంతి

### డి.వై.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 23** :దేశ స్వాతంత్ర సాధనకై ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94 వ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ కేజీహెచ్ లో ఆదివారం బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించా రు కేజీహెచ్ డాక్టర్ సునీత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ సునీత డివైఎఫ్ఐ నాయ కులు పూలమాల వేసి నివాళులు అర్పించా రు.డాక్టర్ సునీత మాట్లాడుతూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువజన సంఘం ప్రతినిధుల కు అభినందనలు తెలిపా రు. కేజీహెచ్ లో నిరంతరం ఆపరేషన్లు జరుగు తాయని మన రాష్ట్రం తో పాటు పక్క రాష్ట్రా లకు చెందిన వారికి కూడా సేవలు అందిస్తున్నామని అన్నా రు. రక్తదానం చేయటం వలన ప్ర యోజనాలను




వివరించారు. ఇలాంటి కార్యక్ర మాలు మరిన్ని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు రాజు,సంతోష్, ఉపాధ్యక్షుడు శ్రావణ్, గణేష్ నాయకులు అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ పేదలకు రగ్గులు పంపిణీ

డైలీ నగర్ గిరిజన కుటుంబాలకు
ప్రిన్సిపల్ డాక్టర్ జి విజయభారతి





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 23:**–అల్లూరి సీతారామరాజు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ భారతి కొని ఆడారు చింతపల్లి పంచాయతీ డైలీ నగర్ లో గిరిజన వృద్ధులకు మహిళలు పురుషులకు ఆమె చేతుల మీదగా రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రగ్గులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ చేపడుతున్న ప్రజా ప్రయోజనకర కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు అలాగే సామాజిక సేవ భావంతో అధికారపూర్వకంగా గిరిజన ప్రాంతాల్లో వివిధ సహాయ సహకార చేపడుతున్న రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులకు ఈ సందర్భంగా ఆమె అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం చెందిన ఈశ్వర్ పూర్ణ రావు సతీష్ రవీంద్ర దత్త గ్రామ సందర్శించి సహకరించారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ర నాగరాజు జిల్లా వైస్ చైర్మన్ గంగరాజు కార్యదర్శి మరియు ఎన్ఎస్ఎస్ మోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్ కోశాధికారి పి సూర్యారావు సభ్యులు ప్రసాద్ నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రాబోయే ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై సమన్వయ సమావేశం

**గోకవరం, పెన్ పవర్, మార్చి 23 :** రాబోయే ఖరీఫ్ నందు ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్లే విధానంపై వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ,డీఆర్డీఏ , ప్రకృతి వ్యవసాయశాఖ లు ప్రకృతి వ్యవసాయం మోడల్ మండలం గోకవరంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కోరుకొండ ఏడిఏ మల్లికార్జునరావు అధ్యక్షతవహించగా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ తాతారావు అడిషనల్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మహబూబ్ అలీ,మండలం ఏఓ రాజరాజేశ్వరి , కోరుకొండ ఉద్యానవన అధికారిణి 'రిని' ఏపిఎం జయంత్ రాజ్, నాలుగుశాఖల సిబ్బంది హాజరయ్యారు.ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు ముందుగా నాలుగుశాఖల గ్రామస్థాయి సిబ్బందితో విడివిడిగా పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నాలుగు శాఖల అధికారులు తెలిపారు.అనంతరం ఆయా శాఖల కార్యాచరణను రూపొందించుకున్న తరువాత ఆ కార్యాచరణను సమన్వయ పరచుకుంటూ ఖరీఫ్ నందు ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంచే విధంగా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.గ్రామస్థాయిలో



మహిళల ద్వారా భర్తలకు కిచెన్ గార్డెన్, ప్రకృతి వ్యవసాయం చేసే విధానంపై అవగాహన కార్యక్రమాలు, గ్రామస్థాయిలో వ్యవసాయ శాఖ సిబ్బంది వీఏఏ, వీహెచ్ఏల సహకారంతో రైతు సేవా కేంద్రాల్లో పది రోజులపాటు రాత్రి సమయాలలో సమావేశాలు, అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకృతి వ్యవసాయ డీపీఎం తాతారావు తెలిపారు. అదేవిధంగా రైతులకు ప్రకృతి వ్యవసాయం సీడ్ బాల్స్ తయారీ కిచెన్ గార్డెన్ నవధాన్యాలు ,పచ్చిరొట్ట పైర్ల సాగుపై ప్రోత్సాహాన్ని కలిగించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు,పంటలు సాగులో ఎరువులు పురుగుమందులు వాడకాన్ని తగ్గించడం కషాయాలు వాడకంపై విధంగా అవగాహన కల్పించడం , గ్రామాల్లో కషాయాలు దుకాణాలను ఏర్పాటుచేయడం ,పండించిన పంటలను కొని గ్రామ ప్రజలు వినియోగించేలా నాలుగు శాఖల అధికారులు సిబ్బంది ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిపిఎం తాతారావు తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో నాలుగు శాఖల గ్రామస్థాయి సిబ్బంది ద్వారా ర్యాలీలు రైతులతో చర్చలు వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు అనంతరం ఆయా శాఖల కార్యాచరణను రూపొందించి రాబోయే ఖరీఫ్ కాలంలో ప్రకృతి వ్యవసాయసాగును ప్రస్తుతమున్న 42,000ఎకరాలనుండి 60,000ఎకరాల విస్తీర్ణానికి, అదేవిధంగా మండలంలో15 వేల నుండి16 వేల ఎకరాల విస్తీర్ణానికి పెంచే విధంగా కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందని అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న అభ్యుదయ రైతులను అధికారులు ఘనంగా సన్మానించారు.

## రాష్ట్రస్థాయి పరుగు పోటీలలో గుమ్మిలేరుకు ప్రథమ, తృతీయ స్థానాలు

రైతు కోరా వీరభద్రరావుకు అభినందనలు వెల్లువ



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 23:**కాకినాడ జిల్లా సామర్లకోటలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం గుమ్మిలేరు కు ప్రథమ,తృతీయ స్థానాలు లభించాయి. రాష్ట్రస్థాయిలో ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీలు ఎక్కడ జరిగిన గుమ్మిలేరు కు చెందిన కోర వీరభద్రరావు ఎడ్లకు ప్రథమ స్థానంలో మెరుస్తున్నాయి. దీనిలో భాగంగానే సామర్లకోటలో జరిగిన రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీలలో గుమ్మిలేరు రైతు కోరా వీరభద్రరావు మరోసారి ప్రథమ, తృతీయ స్థానాలు సాధించి పెద్దాపురం ఎమ్మెల్యే మాజీ ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చిన్న రాజప్ప చేతుల మీదుగా బహుమతులను స్వీకరించారు. రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శనలో మరోసారి సత్తా చాటిన కోరా వీరభద్రరావును పలువురు నాయకులు రైతులు అభినందించారు.

## చిరంజీవి కి పురస్కారం పట్ల హర్షం



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, మార్చి 23:** మెగాస్టార్ చిరంజీవికి యూకే పార్లమెంట్ జీవిత సాఫల్య పురస్కారం అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ తెలిపారు. ఆదివారం జీలుగుమిల్లిలో జి ఎస్ ఎం కాంప్లెక్స్ నందు మాట్లాడుతూ సినీ ప్రస్తావనంలోనే కాక సమాజ సేవ కార్యక్రమాలలో ఆయన సూపిన నీ బద్దత జనసేన నాయకులు, కార్యకర్తలకు ఎంతో స్ఫూర్తినిచ్చారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి చెందిన వ్యక్తికి అంతర్జాతీయ స్థాయిలో పురస్కారం రావడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు .మేగా అభిమానుల్లో సేవా స్ఫూర్తిని నింపే దీపం లాంటి వ్యక్తి చిరంజీవి అని అన్నారు. తెలుగు చిత్ర సీమను శాసించే బాసుగా ఎదుగారని అన్నారు. ఈ పురస్కారం కంటే ముందుగా డాన్సులో గిన్నిస్ ప్రపంచ రికార్డు పొందారని గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్సీ నాగబాబు ఆశయాలను ప్రజలలోకి తీసుకువెళ్లి వారి పేరు ప్రతిష్టలను పెంచే విధంగా నాయకులు కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని అన్నారు.

## విప్లవం కన్న సూర్యుడు భగత్ సింగ్

- దేశభక్తి చిహ్నం తేజ్ మహల్ - బంజారా భజరంగీ భేరి





**టీ నర్సాపురం, పెన్ పవర్, మార్చి23:**బంజారా భజరంగీ భేరి ఆధ్వర్యంలో కృష్ణాపురం గ్రామంలో విప్లవవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతిని నిర్వహించారు.

ఈ సందర్భంగా సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ నాయక్ మాట్లాడుతూ విప్లవం మానవ జాతికి శాశ్వత హక్కు అనీ, స్వాతంత్ర్యం ప్రతి ఒక్కరీ జన్మహక్కు అనీ నమ్మి బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి భరత మాత దాస్య విముక్తికై విప్లవ మార్గంలో పోరాడిన ఎర్ర సూర్యుడు భగత్ సింగ్ అని అన్నారు. ఉరితాడును ముద్దాడి వరమాలగా మెడలో వేసుకుని ఉరి కంభంపై నిదురించిన విప్లవం కన్న ముద్దు బిడ్డ భగత్ సింగ్ అని కొనియాడారు . ప్రేమకు చిహ్నంగా తాజ్ మహల్ ను గుర్తించి నట్లే, సెట్లేజ్ నది ఒడ్డున ఉన్న భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ ల సమాధి అయిన తేజ్ మహల్ ను దేశభక్తి చిహ్నంగా భారత ప్రభుత్వం గుర్తింపును కలిపించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జరభల రమేష్, భూక్యా రాములు, భూక్యా కృష్ణ, భూక్యా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలి



**కుక్కునూరు,పెన్ పవర్,మార్చి 23 :**యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలని సీపీఐ పార్టీ కుక్కునూరు మండల సమితి కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి పిలుపునిచ్చారు.స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం భగత్ సింగ్ 94 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.తొలుత సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటాచారి మాట్లాడుతూ,భగత్ సింగ్, రాజగురు,సుఖదేవ్ లు స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన దేశభక్తులని కొనియాడారు.దేశంలోని ప్రజలకు వాక్ స్వాతంత్రమే కాకుండా,ఆర్థిక సామాజిక రాజకీయ స్వాతంత్ర్యంతో కూడిన సమానత్వం రావాలని భగత్ సింగ్ కోరుకున్నాడన్నారు.ఆయిన రచనలు నేటి యువతరం అధ్యయనం చేయాలని అన్నారు.స్వాతంత్ర్యం ఉద్యమంలో పాల్గొన్న భగత్ సింగ్,రాజగురు,సుఖదేవ్ లాంటి యువతరాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత అవినీతి రహితమైన రాజకీయాల్లోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కుక్కునూరు మండల కార్యవర్గ సభ్యులు మడిపల్లి. రమణయ్య,నాయకులు నకిరికంటి నాగరాజు,దేవా, గంగ,దావీదు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్య పోరాట యోధుడు

- చిత్రపటానికి పూలమాల
- సిపియం



**చింతూరు పెన్ పవర్ మార్చి 23:**శ్యామల వెంకట్ రెడ్డి భవనంలో స్వాతంత్ర సమర యోధుడు భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు.

అయన మాట్లాడుతూ నేటి విద్యార్థి యువతకు భగత్ సింగ్ పోరాట జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు, అతి చిన్న వయసులో పోరాటాల వైపు ఆకర్షితులై దేశంలో సంపూర్ణ స్వాతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో గునపం గా మారి తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన విప్లవ యువకిశోరం భగత్ సింగ్ అని పేర్కొన్నారు, దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా బ్రతకాలని లౌకికవాదం పరిరక్షించాలని దేశానికి సంపూర్ణమైన స్వాతంత్రం తీసుకురావాలని పోరాటాలు చేసిన భగత్ సింగ్ లాంటి పోరాట యోధుల ఆశయాలకు నీరుగార్చే విధంగా నేటి పాలకులు నీరుగార్చే విధంగా ఉందన్నారు. దేశంలో ఎన్ డి ఏ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజాస్వామ్య స్వేచ్ఛను హరిస్తున్నారు. రాజ్యాంగ విలువలను హరిస్తూ దేశవ్యాప్తంగా లౌకికవాదాన్ని దెబ్బతీసే విధంగా అనేక కార్యకలాపాలు చేయడం ద్వారా స్వాతంత్ర సమరయోధులు యొక్క పోరాటాన్ని వారి త్యాగాలు వారు ఆశించిన స్వతంత్ర దేశం నేటి బిజెపి పాలకులు సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. బిజెపి అధికారం చేపడితే సంవత్సరానికి యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని దొంగ హామీలతో అధికారం చేపట్టి నేడు ప్రభుత్వ సంస్థలన్నింటినీ అమ్ముతున్నారని బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి దేశంలోని విద్యార్థి, యువత ప్రతి ఒక్కరూ భగత్ సింగ్ లాంటి పోరాట స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు, రాష్ట్రంలోనూ దేశంలోనూ అనేక విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని పేర్కొన్నారు, రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అడిగిన, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయమని అడిగిన, పోరాటాలు చేసిన అక్రమ అరెస్టులతో, నిర్బంధాలతో ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు, విద్యార్థి, యువతను నమ్మించి మోసపూరితమైన ఎన్నికల హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన పార్టీలకు తగిన గుణపాఠం చెప్పడానికి భగత్ సింగ్ లాంటి నాయకుల పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువత పోరాటాలకు నడం బిగించాలని మన భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అప్పుడే ఇలాంటి నాయకులకు ఘనమైన నివాళి అర్పించినట్లు అవుతుందని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమం లో పల్లపు వెంకట్, సీసం సురేష్, పోడియం లక్ష్మణ్, మల్లం సుబ్బమ్మ, ముర్రం రంగమ్మ, మడకం చిన్నయ్య, కారం సుబ్బారావు, చింత రాంబాబు, పల్లపు పెద్ద రాములు, పి సుబ్బారావు, కలములు మల్లేష్, సవలం పంతులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా ఫారం పాండ్స్ పనుల నిర్మాణ పనులు ప్రారంభం



**చింతూరు, పెన్ పవర్, మార్చి 23:**రత్న పూరం గ్రామంలో అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా గ్రామం లో ఉపాధి హామీ పథకం ద్వారా ఫారం పాండ్స్ పనుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం మండల కమిటీ సభ్యులు సమక్షంలో జరిగింది. జనసేన పార్టీ విరామహిళా తీగల కవిత మాట్లాడుతూ అంతర్జాతీయ జల శుభాకాంక్షలు తెలుపుతూ జీవకోటికి ప్రాణదారం నీరు అని, ఆ నీరు లేనిదే జీవం లేదు. బావి తరాల భవిష్యత్తు కోసం నీటిని కాపాడవలిసిన అవసరం ఎంతైనా ఉంది జల దినోత్సవం రోజున ఈ యొక్క ఫారం పౌండ్ పనులు ప్రారంభించడం వల్ల రైతులకు ఎంతో ఉపయోగం ఉంటుంది ఈ అవకాశాన్ని ప్రతి యొక్క రైతు ఉపయోగించు కోవాలి సూచించారు. ఈ కార్యక్రమని కీ జనసేన పార్టీ మండల అధ్యక్షులు మడివి రాజు, తీగల రవి, సతీష్, దుర్గారావు, నవీన్, నాగార్జున, జనసేన కార్యకర్తలు, తెలుగుదేశం మండల అధ్యక్షులు ఇళ్ల చిన్నరెడ్డి, మల్లెల వెంకటేశ్వర్లు, తెలుగుదేశం కార్యకర్తలు, ఏపీఓ శ్యామ్ రాజు ఫీల్డ్ అసిస్టెంట్ మీడియం సీతారామయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో భగత్ సింగ్ వర్ధంతి



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 23:** సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల 94వ వర్ధంతి సభ జగ్గంపేట భగత్ సింగ్ నగర్ లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఎం.దుర్గాప్రసాద్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.సత్తిబాబు, పి.వెంకట్ నాయుడు, పార్టీ జిల్లా నాయకులు ఎం.యేసు, గంట బాలరాజు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మట్లాడుతూ దేశం స్వతంత్రం, సమ సమాజ స్థాపన కోసం దోపిడీ లేని సమాజం కోసం అతి చిన్న వయసులో దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజుగురు సుఖదేవుల ఆకాంక్షలు నెరవేరలేదని ఆయన అన్నారు. వారి ఆశయ సాధన కోసం పనిచేయటమే వారికి అర్పించిన నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో దార్ల వీరభద్రరావు, గడ్డం వరలక్ష్మి, తాతపూడి చిన్నారి, నక్క గంగ, రాజాల రాజమ్మ, గుర్రాల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ని అవమానించిన దోషులను శిక్షించాలి




**జీలుగుమిల్లి, పెన్ పవర్, మార్చి 23 :**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నీ అవమానించిన వారిని వెంటనే శిక్షించాలని పోలవరం నియోజకవర్గం మాల ఐక్యవేదిక కన్వీనర్ సిరిశెట్టి రాఘవులు డిమాండ్ చేశారు. ఆదివారం జీలుగుమిల్లి లో అంబేద్కర్ విగ్రహాన్ని పాలాభిషేకం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి నల్లజర్ల మండలం దూబచర్లలో చెప్పులు దండ వేసి అవమానపరిచిన వారిని ఎప్పుడు లేని విధంగా శిక్షించాలని కోరారు. ఆధునిక భారతదేశానికి అంబేద్కర్ దిక్సూచి లాంటివాడని అన్నారు. కొంతమంది మూరు?లు అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వాడిగా ముద్ర వేయడం తగదని తెలిపారు. కార్యక్రమంలో జిలుగుమిల్లి పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ బొంతు రవితేజ, ఎం ప్రభాకర్, వి గంగాధర్, పి సాయిబాబు, జి రామారావు, జి జగదీష్, ఎం జాన్ మొజేష్, డి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో కాగడాల ప్రదర్శన



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 23:** భారత జాతీయోద్యమ విప్లవ వీరకిశోరాలు కామ్రేడ్ భగత్ సింగ్– రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94 వర్ధంతి సందర్భంగా కాకినాడ జిల్లా జగ్గంపేట సెంటర్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పీడీఎస్ యు విజృంభన) ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్ యు విజృంభన రాష్ట్ర కార్యదర్శి కె.సతీష్ మాట్లాడుతూ భారత స్వతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసి, అతి చిన్న వయసులోనే ఉరికంభం ఎక్కిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతిని భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించకపోవడం చాలా దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో విద్యను కాసాయికరణం చేస్తూ కాలేజీలో, యూనివర్సిటీలో మత గొడవలు సృష్టిస్తూ విద్యాంసాలకు గురి చేస్తుందని ఆయన తెలిపారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ప్రాణత్యాగం ఈ దేశ యువత, విద్యార్థులు, ప్రజలు మరవకూడదని, వాళ్ళ పోరాటా స్ఫూర్తితో ముందుకు పోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం జిల్లా నాయకులు కర్నాకుల రామలింగేశ్వర రావు, దేశెట్టి సురేష్, దాను శ్రీను, బల్ల సోమరాజు, జాన్ బాబు, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆ మలుపు తో పొంచి ఉన్న ప్రమాదం





**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 23:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామ హై స్కూల్ ప్రధాన కూడలి లో నిరంతరం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అదే సెంటర్లో ప్రైవేటు వాహనాలునిలపడం తో ఈ ప్రమాదాలకు ప్రధాన కారణం అని ఈ ప్రైవేటు వాహనాలు వేరేచోటకు మార్చాలని పలుమార్లు మొరపెట్టుకున్న వాహనదారులు పెదచెవ్వునపేటారు.గతంలో చిట్టూరి సౌమ్య( 9సం,) రోడ్డు పక్కన ప్రైవేటు వాహనాలు ఉండడంతో ఎటు తప్పుకోలేని కారణంగా ఆ చిన్నారి చనిపోయింది. ఈ నాలుగు రోడ్ల కూడలి లో ప్రతిరోజు సుమారు 650 మంది విద్యార్థిని విద్యార్థులు నడిచే ఈ సెంటర్లో ప్రమాదాల ఘంటికలు మోగుతున్నాయి. అలాగే పంచాయితీ నిర్మించిన ప్రధాన మురుగు కాలువ పై బల్లలు వేసి మురుగు కాలువ డ్రైన్ దాటి రోడ్డువరకు వచ్చి వ్యాపారాలు కొనసాగించడంతో వినియోగదారుడు రోడ్డుపై వాహనాలు నిలిపుతున్నాడు.దానితో వచ్చే పోయే వాహనాలకు ఇబ్బందికరంగా మాడంతో యాక్సిడెంట్లు అవుతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఈ మలుపులో ప్రైవేటు వాహనాలు నిలిపివేయడం వల్ల ఎదురు గా వచ్చే వాహనం చిన్నదా పెద్దదా అవగాహన లేక నిరంతరం ఈ మలుపు ప్రమాదాలు అడ్డగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో ఎటువంటి ఫ్లెక్సీలు గాని వాహనాలు గాని నిలిపి వేయకూడదని పంచాయతీ అధికారి తక్షణమే చర్యలు చేపట్టాలని శనివారం గ్రామపంచాయతీ అధికారి కె.కృష్ణమాచార్యులు కు,పూలే అంబేద్కర్ ఆశయ సాధన సమితి అధ్యక్షులు మంగం లక్ష్మణరావు , వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండపేట లో దొమ్మేటి జయంతి వేడుకలు.



**మండపేట. పెన్ పవర్.మార్చి 23 :** సంఘ సంస్కర్త,విద్యాదాత, దివంగత దొమ్మేటి వెంకటరెడ్డి 172వ జయంతి ఆదివారం మండపేట లో నిర్వహించారు.ఈ సందర్భంగా మండపేట శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.స్థానిక శెట్టిబలిజ కళ్యాణ మండపంలో ఆదివారం పట్టణ అధ్యక్షులు పంపన శ్రీనివాస్ ఆధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శెట్టి బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ ఐక్యతతో అంతా కలిసిమెలిసి ముందుకు వెళ్లాలని సూచించారు. సంఘం కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలన్నారు.స్తోమత లేక విద్యకు దూరమైన బడుగు బలహీన వర్గాల పిల్లలను పాఠశాల వద్దే భోజనం ఏర్పాట్లు చేసి విద్యను అందించిన విద్యాదాత అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కుక్కల రామారావు, చింతపల్లి రామకృష్ణ,మట్టపర్తి గోవిందరాజు, పెంకే గంగాధర్,పిల్లి శ్రీనివాస్, గుత్తుల వీరబ్రహ్మం మాస్టారు,చొల్లంగి రాజశేఖర్, సూరంపూడి సత్యప్రసాద్, నామాల చంద్రరావు, చొల్లంగి గోవిందు, పెంకె వెంకటరావు,యాండ్ర ప్రభాకర్ రావు, కుక్కల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం నగర పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులతో వెట్టి చాకిరి.

- చాలీచాలని జీతాలతో అర్ధాకలితో అలమటిస్తున్నామంటున్నా పారిశుద్ధ్య కార్మికులు.

**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 23:** ఏలేశ్వరం నగర్ పంచాయతీలో పారిశుధ్య కార్మికులు పెట్టి చాకిరి లో మగ్గిపోతున్నారు. ప్రతినెల అందాల్సిన బూట్లు, సబ్బులు, శానిటైజర్స్, చేతి గ్లౌజులు, యూనిఫాంలు, తడి చెత్త పొడి చెత్త వేరు చేయడానికి ఉపయోగించే ప్లాస్టిక్ బకెట్లు, చెత్త ఊడ్చడానికి ఉపయోగించే చీపుర్లు, ఇతర పరికరాలు ఇవ్వటం లేదని కార్మికుల వాపోతున్నారు.

ఇది ఇలా ఉంటే చాలీచాలని జీతాలతో అర్ధ ఆకలితో వారపు వడ్డీలు తెచ్చి జీవితాలను నరకప్రాయం చేసుకుంటున్నామన్నారు. ఇది చాలాదన్నట్లు వారపు వడ్డీలకు వేలాది రూపాయలు అప్పులు తెచ్చి బ్రతుకు దుర్భరం చేసుకుంటున్నామన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు పారిశుద్ధ్య కార్మికులను అప్పుల ఊబి నుంచి విడిపించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా పరిశుద్ధ కార్మికులు మాట్లాడుతూ తమకు పంచాయతీరాజ్ చట్ట ప్రకారం, ప్రతి కార్మికునకు కనీస వేతనం చెల్లించాలని, పారిశుధ్య కార్మికుల హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి..

**సీతానగరం, పెన్ పవర్, మార్చి23:**సీతానగరం మండలంలోని కూనవరం గ్రామ శివారులో పలువురు పేకాట ఆడుతున్నారని సమాచారంతో ఆదివారం పోలీసులు మెరుపు దాడులు చేశారు. ఇందులో పేకాట ఆడుతుండగా, 12మంది వ్యక్తులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.సీతానగరం ఎస్సై డి. రామ్ కూమార్ సిబ్బంది తో పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 8500నగదుస్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు తెలిపారు. నిషేధిత ఆటలు ఎవరు ఆడిన, కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు అలాంటి వారిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు,

# పోలవరం ప్రభావిత నిర్వాసితులకు న్యాయమైన తక్షణ పరిష్కారం చేయాలి

- ఆదివాసీల రెండవ పంటగా ఉంటున్న బీడీ ఆకు సేకరణ పనులు చేపట్టాలి
- మంచినీటి సౌకర్యం ప్రతి గ్రామానికి అందాలి
- సిపిఎం



**చింతూరు, పెన్ పవర్, మార్చి 23:**పోలవరం ప్రాజెక్టు ప్రభావిత నిర్వాసిత ప్రజానీకానికి పునరావాసం పరిహారం న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో మండల కార్యదర్శి పల్లపు వెంకట్ అన్నారు. పోలవరం నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ లిస్టులో కొంతమంది పేర్లు లేకపోవడంతో నిర్వాసితులు ఆందోళనకు గురవుతున్నారని కొందరు పేర్లు తప్పుగా ఉండటంతో గందరగోళ పరిస్థితి ఏర్పడిందని, గతంలో సేకరించిన నిర్వాసితుల స్థానిక ఆధారిత పత్రాలు లిస్టులో పొందుపరచక్క పోవటం వలన అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురైనాయని అన్నారు. పోలవరం భూసేకరణ అభిప్రాయ సమావేశంలో కూడా పలువురు ఈ విషయంపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లకు తెలియజేయడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో అందరికీ సమన్యాయం జరిగేలా సర్వే నిర్వహించి పునరావాసాలకు ఖచ్చితమైన పరిహారం అందించి స్ట్రక్చర్ వెలివేషన్ కూడా అవకతవకగా ఉండటంతో నిర్వాసిత ప్రజానీకం ఆందోళన చెందుతున్నారన్నారు. భూసేకరణ అభిప్రాయ విషయంలో కూడా సరైన సమాధానం అధికారుల నుండి లేకపోవడంతో ఏ ప్రాంతాన్ని ఎంచుకోవాలో అర్థం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని భూ సేకరణ ప్రజాభిప్రాయాన్ని ముందుగా తీసుకొని ఆపై గ్రామ సభలు నిర్వహించాలని ఆయన అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. స్థానిక సమస్యలు బీడీ ఆకు ప్రూనింగ్ పనులు ఇప్పటికే ఆలస్యం అయిపోయాయని ఆదివాసీల రెండవ పంటగా ఉంటున్న బీడీ ఆకు సేకరణ కూడా ఈ సంవత్సరం పెండింగ్లో పడే సమస్య ఉందని ఈ సమస్యను అటవీ అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. పలు గ్రామాల్లో త్రాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని ఇప్పటికే వేసవి తాపం అధికమై ప్రజలు ఇబ్బందులకు అవుతున్నారని తక్షణమే తాగునీటి బోర్లు అవసరమైన గ్రామాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 26న జరప తలపెట్టిన ఆందోళనకు బాధిత ప్రజానీకం అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రం శెట్టి శ్రీనివాసరావు. సీసం సురేష్, ముర్రం రంగమ్మ, ఎడమ సుబ్బమ్మ, కలుముల మల్లేష్, మడకం చిన్నయ్య, పెద్ద రాములు, కారం సుబ్బారావు, పొడియం లక్ష్మణ్, చింత రాంబాబు, కోవ్వసి భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన చికెన్ ధరలు.

**బర్డ్ ఫ్లూ భయం లేదు.**

**రమజాన్ తో అమ్మకాలు రెట్టింపు.**

**మండపేట. పెన్ పవర్.మార్చ్ 23 :**గత నెలలో బర్డ్ ఫ్లూ దెబ్బ తో పడిపోయిన చికెన్ అమ్మకాలు క్రమేపీ మార్చి నెలలో పుంజుకున్నాయి. బర్డ్ ఫ్లూ భయం లేకపోవడం తో అమ్మకాలు పెరిగాయి. దీనికి తోడు రంజాన్ మాసంలో ముస్లిం లు ఎక్కువగా చికెన్ తినడం వల్ల డిమాండ్ పెరిగింది. వేసవి తీవ్రత దృష్ట్యా కోళ్ల ఫారల్లో వీటి ఉత్పత్తి తగ్గింది. దీంతో ధరలు కూడా ఒక్కసారిగా పెరిగాయి. ఇప్పుడున్న రెట్లు గిట్టుబాటు కావడం లేదని కోళ్ల రైతులు అవేదన వ్యక్తం చేశారు. దాణా రెట్లు అధికం కావడం తో నష్టాలు వస్తున్నాయని చెప్పారు. కాగా ఆదివారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో చికెన్ అమ్మకాలు సాధారణం కన్నా రెట్టింపు జరిగాయి. ఆదివారం కావడం, రమజాన్ ఇఫ్తార్ విందు లు ఎక్కువగా ఉండటం, నెల రోజుల నుండి తినని వారు సైతం కొనుగోలు చేయడం తో రెట్టింపు అమ్మకాలు పెరిగాయి.



ఈ క్రమంలో ఆదివారం చికెన్ స్కిన్ లెస్ కిలో రూ 220 నుండి 250 వరకు విక్రయించారు. బాయిలర్ లైవ్ కోడి ధర రూ 130 వుంది. స్కిన్ తో కిలో రు 220, స్కిన్ లెస్ రు 240 వరకు అమ్మారు.

## అత్యంత పవిత్రంగా జరిగిన కొర్రాజుల కొలుపు



**కుక్కునూరు,పెన్ పవర్,మార్చి 23 :**మండలంలోని సీతారామ నగరం గ్రామంలోని నాయక పోడు గిరిజన కాలనీలో జరిగినటువంటి కొర్రాజుల జాతర అత్యంత వైభవంగా జరిగింది.గిరిజన సాంప్రదాయంలో భాగమైనటువంటి కొర్రాజుల కొలుపుకు ప్రత్యేకమైనటువంటి గుర్తింపు ఉంది.సంతానం లేని వారికి కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారమైన కొర్రాజులు కొలుపులో మొక్కుకోవడం భక్తులకు ఆనవాయితీగా ఉంది.తొమ్మిది రోజులు జరిగినటువంటి ఈ జాతరలో గిరిజన సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ,వనం నుంచి వనదేవతలను(సరువులు) తీసుకువచ్చి గ్రామ ఊరేగింపు చేసి చివరి రోజు అగ్నిగుండ ప్రవేశ చేయడాన్ని



వందలాది భక్తులు తిలకించారు.ఈ కొలుపులు కులాలకతీతంగా గ్రామం అంతా కలిసికట్టుగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

## ఏపి టెన్ని కోయిట్ అసోసియేషన్ కోశాధికారిగా కుంచె రమేష్.

**మండపేట. పెన్ పవర్.మార్చి 23 :**మండపేట కు చెందిన కుంచె రమేష్ ఆంధ్ర ప్రదేశ్ టెన్ని కోయిట్ అసోసియేషన్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. పలువురు అభినందనలు తెలిపారు. కాకినాడ లో ఆంధ్రప్రదేశ్ టెన్ని కోయిట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.డి. రామారావు అధ్యక్షతన రాష్ట్ర టెన్ని కోయిట్ అసోసియేషన్ సర్వ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్ని కోయిట్ నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. మండపేట కు చెందిన కుంచే రమేష్ ను ఆంధ్ర ప్రదేశ్ టెన్ని కోయిట్ అసోసియేషన్ కోశాధికారిగా నియమించారు.



## కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి..



**సీతానగరం, పెన్ పవర్, మార్చి23:**సీతానగరం మండలంలోని ఉండేశ్వరపురంగ్రామంలో శుద్ధ చెరువు సమీప పామాయిల్ తోటల్లో ఆదివారం కోడిపందాల స్థావరాలపై ఎస్సై డి. రామ్ కూమార్ ఇబ్బందితోదాడులు నిర్వహించారు. ఈ దాడిలో 2 కోళ్లు, 5500 నగదు, 4 వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని. తెలిపారు, కోడిపందాలు చట్టపరంగా నిషేధించబడినవని తెలియజేస్తూ, అటువంటి కార్యక్రమాల్లో పాల్గనే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా స్పష్టంగా ఎస్సై డి. రామ్ కూమార్ తెలియజేయడమైనది.

## నర్సిపూడి గ్రామదేవత ఉడుగులమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభం




**ఆలమూరు,పెన్ పవర్, మార్చి 23:**నర్సిపూడి గ్రామదేవత ఉడుగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం అమ్మవారికి మంగళ స్నానాలు, 108 కలశాలతో అభిషేకం, శాంతి హోమం నిర్వహించారు. ఆదివారం చల్లఘటం ఎత్తి జాతర మహోత్సవాన్ని ప్రారంభించారు. సోమవారం నుండి గురువారం వరకు 4 రోజులు అమ్మవారి గరగ గ్రామోత్సవం నిర్వహించనున్నారు. శుక్రవారం అమ్మవారి జాతర, శనివారం తీర్థ మహోత్సవం,30వ తేది ఆదివారం శ్రీ విశ్వావసు నామ ఉగాది పండుగ, అమ్మవారి ప్రత్యేక అలంకరణ దర్శనం తో జాతర ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## ప్రముఖ శతకకర్త గౌరీమల్లిక్ కుసన్మానం



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 23:**చింతలూరుకు చెందిన ప్రముఖ శతకకర్త కామవరపు మల్లికార్జునరావు(గౌరీమల్లిక్)ను ఆంధ్ర ఆరామ ద్రావిడ సంక్షేమ సంఘం వారు తమ తృతీయ వార్షికోత్సవమును పురస్కరించుకొని ఆదివారం ఘనంగా సత్కరించారు. రాజమహేంద్రవరంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరీ మల్లిక్ తెలుగు భాషకు చేస్తున్న సేవలను వారు కొనియాడారు. గౌరీ మల్లిక్ ఇప్పటి వరకు 9 శతకాలు, 3 త్రిశతులు, 3 ద్విశతి సంకలనాలు ,సంస్కృత నీతిశ్లోకాలు పుస్తకాలను రచించారు. వీరు ప్రస్తుతం ఆలమూరు బొబ్బా జయశ్రీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు తెలుగు పండితులుగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి ఉదయం నూతన పద్యం రచించడంతో రోజును ప్రారంభించడం కవి గౌరీ మల్లిక్ కు అలవాటు. సత్కారం పొందిన ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

# పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన వల్ల నష్టపోతం.




- చంద్రబాబు, పవన్, జగన్ మేల్కొండి.
- కాంగ్రెస్ కిసాన్ సెల్ ఛైర్మెన్ కామన ధ్వజం.

**మండపేట. పెన్ పవర్.మార్చి 23 :**పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన
(డీలిమిటేషన్) పై తమ వాణిని బలంగా వినిపించేందుకు వెనకడుగు వేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి లు గాఢ నిద్ర నుండి మేల్కొని రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర ఛైర్మెన్ కామన ప్రభాకరరావు ధ్వజమెత్తారు. మండపేట కాంగ్రెస్ కార్యలయం లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలు ఉమ్మడి కార్యాచరణకు దిగాయన్నారు. ఇందులో భాగంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో జేఏసీ సమావేశం జరిగిందన్నారు. రాష్ట్రం నుండి ఏ ఒక్కరూ నోరు మెదపడం లేదని ఎద్దేవా చేసారు.దక్షిణ భారతదేశ రాష్ట్రాలకు ఇచ్చే నిధుల కన్నా వచ్చే నిధులు మరింతగా తగ్గిపోతాయని పేర్కొన్నారు.
డీలిమిటేషన్ వల్ల కొన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం పెరుగుతుందన్నారు. మరికొన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గడం వలన ప్రాంతీయ అసమానతలు ఏర్పడి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్నారు. దక్షిణ భారతదేశానికి ఇచ్చే నిధుల కన్నా వచ్చే నిధులు మరింతగా తగ్గిపోతాయని పేర్కొన్నారు. కేంద్రం నుంచి అందే సహాయంతో పాటు దక్షిణాదికి రాజకీయ ప్రాతినిధ్యం పూర్తిగా తగ్గిపోతుందన్నారు. దేశ అభివృద్ధికి సహకరించిన దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతనిధ్యం తగ్గడం అన్యాయమని పేర్కొన్నారు. జనాభా నియంత్రణ కోసం అప్పట్లో ఇందిరమ్మ చెప్పిన సూచనలు పాటించి, పాటుపడిన రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఉత్తరాది రాష్ట్రాల జనాభా నియంత్రణ పాటించలేదన్నారు. దీంతో ఆయా ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ స్థానాలు రెట్టింపు అవుతాయన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో వీటి స్థానాలు పెరగవని అపుడు రాజకీయంగా వెనుక బాటు తనం కలుతుందని దుయ్య బట్టారు. మరో 20 ఏళ్లు వరకు ఈ ప్రక్రియ చేపట్టవద్దని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ తో పోరాటం చేస్తున్న తమిళ నాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ను ఆదర్శం గా తీసుకొని ఆయనను మద్దతు ఇవ్వాలని కా మన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాల ను కాపాడేందుకు తక్షణమే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సి ఏం పవన్ కళ్యాణ్, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిలు తమ గళం వినిపించాలని కోరారు. ప్రధాని మోడీ నీ కలిసి ఈ పునర్ విభజన ను అడ్డుకోవాలని కోరారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ నాయకులు కొడవళ్ళ వెంకట సుబ్బారావు, పిల్లి అప్పన్న, మగుళ్ళ శ్రీనివాస్, అలమం డ సూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# వంతాడ గిరిజన గ్రామాల్లో అక్రమ లెటరైట్ మైనింగ్ అరికట్టాలి.

## పోడువ్యవసాయం చేసుకునే వంతాడ గిరిజనులకు భూపట్టాలు పంపిణీ చేయాలి.

**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చ్ 21:** వంతాడ గిరిజన గ్రామాల్లో మైండింగ్ను ప్రభుత్వం వెంటనే అడ్డుకట్ట వేయాలని సిపిఐ (ఎంఎల్) గిరిజన నాయకుడులు సాబే కొమ్మయ్య, నాగులపల్లి అర్జునుడు లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపి(ఎంఎల్) వినోద్ మిశ్రా ఆదివాసి గిరిజన సంఘం నాయకత్వంలో వంతాడ గ్రామ గిరిజనులు సిపిఎంఎల్ వినోద్ మిశ్రా ఆదివాసి గిరిజన సంఘం నాయకత్వంలో వంతాడ గ్రామ గిరిజనులు సాగులో ఉన్న కొండపోడు భూములకు పట్టాల మంజూరు చేయాలని
ప్రత్తిపాడు మండల్ తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ప్రత్తిపాడు మండలం ఈ గోకవరం పంచాయతీ వంతాడగ్రామంలో ఆదివాసి గిరిజన కొండ దొరకులమని చెందిన 69కుటుంబాలు ఏలేశ్వరం రేంజ్ లింగంపర్తి సెక్షన్
లింగంపర్తి బీట్ కంపార్ట్మెంట్ నెంబర్ 589. లో ఒక్కొక్క గిరిజన కుటుంబం 2 లేక 3 ఎకరాలు చొప్పున జీడి మామిడి తోటలు వేసుకుని. 40 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ అదే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్నారు
వారికి గ్రామంలో అభివృద్ధి పనులు గాని జాతి ఉపాధి హామీ పనులు గాని ఏటువంటి కూడా ఉండవు వారు పూర్వం నుండి ఎత్తైన నాగులకొండ పర్వతం మీదనే జీవనం సాగిస్తూ ఉంటారు.. జనాభా 500 మంది వరకు జీవిస్తారు,150 గిరిజన షెడ్యూల్ తెగకు చెందిన జాతివారే కుటుంబాలు కొండ దొర కులమునకు చెందిన వారే జీవిస్తారు వారి గ్రామంలో కోట్లాది వేలరూపాయల కనీజాసంపద. దళారులు
దో సుకుపోతున్నా రూ . వాళ్ల బతుకుల మాత్రం నిజం ,అడవిలో ఎండిన పుల్లలు కాల్చుకుని అమ్ముకోవడం తప్ప మరో మార్గం లేదు. కొంతమంది రాజకీయ పెద్దదారులు వీళ్ళ సాగులో ఉన్న కొండ పోడు భూములకు.పట్టాలు మంజూరు కానివ్వకుండా. ప్రభుత్వ అధికారులకు అడ్డు పెడుతూ గిరిజనుల హక్కులను అణచివేస్తూ నేటికీ కూడా వంతాడ గ్రామ గిరిజనులకు హక్కులు లేకుండా చేశారు అని ఆరోపించారు.ఆ గ్రామంలో నీటి సదుపాయం లేదు హెల్త్ ఆసుపత్రి లేదు
బయటకు రావడానికి ఏలేశ్వరంకు వెళ్ళుటకు
కొండ తిమ్మాపురం వరకు వేసిన రోడ్డు మంజూరు అయినప్పటికీ రోడ్డు పూర్తి అవకుండా. బిల్లులు చేసుకుని ఆ సొమ్ముని మింగేశారు రోడ్డు మాత్రం వెయ్యలేదు రాళ్లతో ఇబ్బందులతో ప్రమాదంగానే గిరిజనులు దిగుతున్నారు.కావున గిరిజనుల సాగులోఉన్న కొండ పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ వంతాడ గ్రామ
మండల తాసిల్దారు వారికి వినతిపత్రం ఇచ్చి. తమ డిమాండ్లను కోరడమైనది ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజేషన్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఉల్లి తాతారావు కూడే రాఘవ మాతే దుర్గ బాబు ఉల్లి లవకుశల మాతే లోవరాజు ఈ చంటిబాబు మాతే లవకుశల కూడే రెడ్డి బాబు కూడే లోవరాజు ఉల్లిలక్ష్మి. కోటిపల్లి కొండమ్మ తదితరులు పాల్గొన్నారు. గిరిజన సంఘం నాయకులు ఉల్లి తాతారావు టుడే రాఘవ. సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు ప్రత్తిపాడు కొండపోడు భూములకు పట్టాల మంజూరు చేయాలని , ఏలేశ్వరం ప్రత్తిపాడు మండల్ తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు .ప్రత్తిపాడు మండలం ఈ గోకవరం పంచాయతీ వంతాడగ్రామంలో ఆదివాసి గిరిజన కొండ దొరకులమని చెందిన 69కుటుంబాలు ఏలేశ్వరం రేంజ్ లింగంపర్తి సెక్షన్ లింగంపర్తి బీట్ కంపార్ట్మెంట్ నెంబర్ 589 లో ఒక్కొక్క గిరిజన కుటుంబం 2 లేక 3 ఎకరాలు చొప్పున జీడి మామిడి తోటలు వేసుకుని. 40 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ అదే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్నారు అన్నారు.వారికి గ్రామంలో అభివృద్ధి పనులు గాని జాతీయ ఉపాధి హామీ పనులు గాని ఏటువంటి లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ గిరిజనులు పూర్వం నుండి ఎత్తైన నాగులకొండ పర్వతం మీదనే జీవనం సాగిస్తూ ఉంటారు. జనాభా 500 మంది వరకు జీవనం సాగిస్తున్నారు.ఈ 150 కుటుంబాలు గిరిజన షెడ్యూల్ తెగకు చెందిన జాతివారే కుటుంబాలు కొండ దొరకులమునకు చెందిన వారే జీవిస్తారు వారి గ్రామంలో కోట్లాది వేలరూపాయల కనీజాసంపదను దళారులు దోచుకుపోతున్నారు అని ఆరోపించారు. ఇక్కడ వీళ్ళ కు మాత్రం నిజం గా అడవిలో ఎండిన పుల్లలు కాల్చుకుని అమ్ముకోవడం తప్ప మరో మార్గం లేదు. కొంతమంది రాజకీయ పెత్తందారులు
వీళ్ళ సాగులో ఉన్న కొండ పోడుభూములకు.పట్టాలు మంజూరు కానివ్వకుండా వంతాడ గిరిజన గ్రామాల్లో అక్రమ లెటరైట్ మైనింగ్ అరికట్టాలి.
పోడువ్యవసాయం చేసుకునే వంతాడ గిరిజనులకు భూపట్టాలు పంపిణీ చేయాలి.
ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చ్ 21: వంతాడ గిరిజన గ్రామాల్లో మైండింగ్ను ప్రభుత్వం వెంటనే అడ్డుకట్ట వేయాలని సిపిఐ (ఎంఎల్) గిరిజన నాయకుడులు సాబే కొమ్మయ్య, నాగులపల్లి అర్జునుడు లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపి(ఎంఎల్) వినోద్ మిశ్రా ఆదివాసి గిరిజన సంఘం నాయకత్వంలో వంతాడ గ్రామ గిరిజనులు సిపిఎంఎల్ వినోద్ మిశ్రా ఆదివాసి గిరిజన సంఘం వంతాడ గ్రామ గిరిజనులు సాగులో ఉన్న కొండపోడు భూములకు పట్టాల మంజూరు చేయాలని
ప్రత్తిపాడు మండల్ తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ప్రత్తిపాడు మండలం ఈ గోకవరం పంచాయతీ వంతాడగ్రామంలో ఆదివాసి గిరిజన కొండ దొరకులమని చెందిన 69కుటుంబాలు ఏలేశ్వరం రేంజ్ లింగంపర్తి సెక్షన్
లింగంపర్తి బీట్ కంపార్ట్మెంట్ నెంబర్ 589. లో ఒక్కొక్క గిరిజన కుటుంబం 2 లేక 3 ఎకరాలు చొప్పున జీడి మామిడి తోటలు వేసుకుని. 40 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ అదే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్నారు
వారికి గ్రామంలో అభివృద్ధి పనులు గాని జాతి ఉపాధి హామీ పనులు గాని ఏటువంటి కూడా ఉండవు వారు పూర్వం నుండి ఎత్తైన నాగులకొండ పర్వతం మీదనే జీవనం సాగిస్తూ ఉంటారు.. జనాభా 500 మంది వరకు జీవిస్తారు,150 గిరిజన షెడ్యూల్ తెగకు చెందిన జాతివారే కుటుంబాలు కొండ దొర కులమునకు చెందిన వారే జీవిస్తారు వారి గ్రామంలో కోట్లాది వేలరూపాయల కనీజాసంపద. దళారులు
దో సుకుపోతున్నా రూ . వాళ్ల బతుకుల మాత్రం నిజం ,అడవిలో ఎండిన పుల్లలు కాల్చుకుని అమ్ముకోవడం తప్ప మరో మార్గం లేదు. కొంతమంది రాజకీయ పెద్దదారులు వీళ్ళ సాగులో ఉన్న కొండ పోడు భూములకు.పట్టాలు మంజూరు కానివ్వకుండా. ప్రభుత్వ అధికారులకు అడ్డు పెడుతూ గిరిజనుల హక్కులను అణచివేస్తూ నేటికీ కూడా వంతాడ గ్రామ గిరిజనులకు హక్కులు లేకుండా చేశారు అని ఆరోపించారు.ఆ గ్రామంలో నీటి సదుపాయం లేదు హెల్త్ ఆసుపత్రి లేదు
బయటకు రావడానికి ఏలేశ్వరంకు వెళ్ళుటకు
కొండ తిమ్మాపురం వరకు వేసిన రోడ్డు మంజూరు అయినప్పటికీ రోడ్డు పూర్తి అవకుండా. బిల్లులు చేసుకుని ఆ సొమ్ముని మింగేశారు రోడ్డు మాత్రం వెయ్యలేదు రాళ్లతో ఇబ్బందులతో ప్రమాదంగానే గిరిజనులు దిగుతున్నారు.కావున గిరిజనుల సాగులోఉన్న కొండ పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ వంతాడ గ్రామ
మండల తాసిల్దారు వారికి వినతిపత్రం ఇచ్చి. తమ డిమాండ్లను కోరడమైనది ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజేషన్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఉల్లి తాతారావు కూడే రాఘవ మాతే దుర్గ బాబు ఉల్లి లవకుశల మాతే లోవరాజు ఈ చంటిబాబు మాతే లవకుశల కూడే రెడ్డి బాబు కూడే లోవరాజు ఉల్లిలక్ష్మి. కోటిపల్లి కొండమ్మ తదితరులు పాల్గొన్నారు. గిరిజన సంఘం నాయకులు ఉల్లి తాతారావు టుడే రాఘవ. సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు ప్రత్తిపాడు కొండపోడు భూములకు పట్టాల మంజూరు చేయాలని , ఏలేశ్వరం ప్రత్తిపాడు మండల్ తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు .ప్రత్తిపాడు మండలం ఈ గోకవరం పంచాయతీ వంతాడగ్రామంలో ఆదివాసి గిరిజన కొండ దొరకులమని చెందిన 69కుటుంబాలు ఏలేశ్వరం రేంజ్ లింగంపర్తి సెక్షన్ లింగంపర్తి బీట్ కంపార్ట్మెంట్ నెంబర్ 589 లో ఒక్కొక్క గిరిజన కుటుంబం 2 లేక 3 ఎకరాలు చొప్పున జీడి మామిడి తోటలు వేసుకుని. 40 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ అదే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్నారు అన్నారు.వారికి గ్రామంలో అభివృద్ధి పనులు గాని జాతీయ ఉపాధి హామీ పనులు గాని ఏటువంటి లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ గిరిజనులు పూర్వం నుండి ఎత్తైన నాగులకొండ పర్వతం మీదనే జీవనం సాగిస్తూ ఉంటారు. జనాభా 500 మంది వరకు జీవనం సాగిస్తున్నారు.ఈ 150 కుటుంబాలు గిరిజన షెడ్యూల్ తెగకు చెందిన జాతివారే కుటుంబాలు కొండ దొరకులమునకు చెందిన వారే జీవిస్తారు వారి గ్రామంలో కోట్లాది వేలరూపాయల కనీజాసంపదను దళారులు దోచుకుపోతున్నారు అని ఆరోపించారు. ఇక్కడ వీళ్ళ కు మాత్రం నిజం గా అడవిలో ఎండిన పుల్లలు కాల్చుకుని అమ్ముకోవడం తప్ప మరో మార్గం లేదు. కొంతమంది రాజకీయ పెత్తందారులు
వీళ్ళ సాగులో ఉన్న కొండ పోడుభూములకు.పట్టాలు మంజూరు కానివ్వకుండా ప్రభుత్వ అధికారులకు అడ్డు పెడుతూ గిరిజనుల హక్కులను కాల రాస్తూ నేటికీ కూడా వంతాడ గ్రామ గిరిజనులకు హక్కులు లేకుండా చేశారు. ఆ గ్రామంలో నీటి సదుపాయం లేదు హెల్త్ ఆసుపత్రి లేదు బయటకు రావడానికి ఏలేశ్వరంకు వెళ్ళుటకు కొండ తిమ్మాపురం వరకు వేసిన రోడ్డు మంజూరు అయినప్పటికీ రోడ్డు పూర్తి అవకుండా బిల్లులు చేసుకుని ఆ సొమ్ముని మింగేశారు రోడ్డు మాత్రం వెయ్యలేదు రాళ్లతో
ఇబ్బందులతో ప్రమాదంగానే గిరిజనులు దిగుతున్నారు. కావున గిరిజనుల సాగులోఉన్న కొండ పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ వంతాడ గ్రామ మండల తాసిల్దారు వారికి వినతిపత్రం ఇచ్చి. తమ డిమాండ్లను కోరడమైనది ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్ )
వినోద్ మిశ్రా ఆర్గనైజేషన్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉల్లి తాతారావు కూడే రాఘవ మాతే దుర్గ బాబు, ఉల్లి లవకుశల, మాతే లోవరాజు ఈరటచంటిబాబు మాతే లవకుశల, కూడే రెడ్డి బాబు, కూడే లోవరాజు ఉల్లిలక్ష్మి, కోటిపల్లి కొండమ్మ, ఉల్లి తాతారావు, టుడే రాఘవ తదితరులు పాల్గొన్నారు. అధికారులకు అడ్డు పెడుతూ గిరిజనుల హక్కులను కాల రాస్తూ నేటికీ కూడా వంతాడ గ్రామ గిరిజనులకు హక్కులు లేకుండా చేశారు. ఆ గ్రామంలో నీటి సదుపాయం లేదు హెల్త్ ఆసుపత్రి లేదు బయటకు రావడానికి ఏలేశ్వరంకు వెళ్ళుటకు కొండ తిమ్మాపురం వరకు వేసిన రోడ్డు మంజూరు అయినప్పటికీ రోడ్డు పూర్తి అవకుండా బిల్లులు చేసుకుని ఆ సొమ్ముని మింగేశారు రోడ్డు మాత్రం వెయ్యలేదు రాళ్లతో
ఇబ్బందులతో ప్రమాదంగానే గిరిజనులు దిగుతున్నారు. కావున గిరిజనుల సాగులోఉన్న కొండ పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ వంతాడ గ్రామ మండల తాసిల్దారు వారికి వినతిపత్రం ఇచ్చి. తమ డిమాండ్లను కోరడమైనది ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్ )
వినోద్ మిశ్రా ఆర్గనైజేషన్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉల్లి తాతారావు కూడే రాఘవ మాతే దుర్గ బాబు, ఉల్లి లవకుశల, మాతే లోవరాజు ఈరటచంటిబాబు మాతే లవకుశల, కూడే రెడ్డి బాబు, కూడే లోవరాజు ఉల్లిలక్ష్మి, కోటిపల్లి కొండమ్మ, ఉల్లి తాతారావు, టుడే రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహిని కేశవ స్వామిని దర్శించుకున ::జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు

**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 23**డా బి.ఆర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం ఈ ఆలయానికి ఒక విశిష్ట కలిగి ఉంది. ముందు పురుషుల రూపం వెనక స్త్రీ రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారు. ఏకశిలా విగ్రహం , గర్భాలయం కలిగిన అతి పురాతమైన దేవాలయం ఈ ఆలయానికి నిత్యం భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. ఆదివారం స్వామివారి దర్శనానికి విజయవాడ జాయింట్ డైరెక్టర్ మైన్స్ శ్రీనివాసరావు స్వామివారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారి దత్తు, స్వామివారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.




## మహేష్ బాబు, సితార యాడ్ పోస్టర్ ఆవిష్కరణ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మార్చి 23:**సూపర్ స్టార్ మహేష్ బాబు, తనయ సితార రిలయన్స్ ట్రెండ్స్ బ్రాండ్ అంబాసిడర్లుగా నటించిన యాడ్ ను తాడేపల్లిగూడెం మహేష్ బాబు ఫ్యాన్స్ టౌన్ ప్రెసిడెంట్ సింగం సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ సింగం త్రిమూర్తులు ఆవిష్కరించారు. మహేష్ బాబు అభిమానులు, రిలయన్స్ ట్రెండ్స్ ఎంప్లాయీస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సింగం సుబ్బారావును రిలయన్స్ ట్రెండ్స్ మేనేజ్మెంట్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పల్లి రాజేష్, నాగుర్, సురేష్, ప్రేమ్ కుమార్, ప్రసాద్, సింగం పట్టాభి, వి. శేషు, అభి, కిరణ్, మున్న తదితరులు పాల్గొన్నారు.

## గాంధేయవాది పసల కృష్ణ భారతి మృతి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,మార్చి 23:**గాంధేయ వాది, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబానికి చెందిన పసల కృష్ణభారతి (92) ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ నాగోల్ స్నేహపురి కాలనీలోని స్వగృహంలో మరణించారు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పసల కృష్ణమూర్తి, అంజలక్ష్మి దంపతుల రెండో కుమార్తె ఆమె. జీవితాంతం గాంధేయవాదిగా ఉంటూ, గాంధీజీ ప్రవచించిన విలువలతోనే జీవించారు. పలు విద్యాసంస్థలకు నిధులు అందించారు. దళితుల్లో విద్యావ్యాప్తికి కృషిచేశారు. గోశాలలకు భూరి విరాళాలు సమకూర్చారు. అవివాహితగా ఉన్న కృష్ణభారతికి నలుగురు అన్నదమ్ములు, ముగ్గురు అక్కచెల్లెళ్లు. 2022 జులైలో భీమవరంలో జరిగిన అల్లూరి సీతారామరాజు విగ్రహావి ష్కరణ కార్యక్రమంలో కృష్ణ భారతిని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సత్కరించారు. ఆమెకు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకు న్నారు. బ్రిటిష్ ప్రభుత్వం పెట్టిన తీవ్ర ఆంక్షలను ధిక్కరించి భీమవరం సబ్ కలెక్టర్ కార్యాలయంపై జెండా ఎగురవేసిన ఘటనలో కృష్ణమూర్తి దంపతులకు 1932 జూన్ లో కఠిన కారాగారవాసం విధించారు. ఈ ఘటన సౌత్ బర్డోలీ తిరుగుబాటుగా పేరు పొందింది . గుజరాత్ లోని బర్డోలీలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చేపట్టిన తిరుగుబాటు చర్య చరిత్ర ప్రసిద్ధమైంది. జైలు శిక్ష విధించిన సమయంలో అంజలక్ష్మి ఆరు నెలల గర్భిణి. అయినా బ్రిటిష్ ప్రభుత్వం కనికరించలేదు. జైలులోనే ఆమెకు కృష్ణ భారతి జన్మించారు. కారాగారంలో జన్మించిన శ్రీకృష్ణుణ్ణి, స్వతంత్ర భారతి ఆకాంక్షను గుర్తు చేస్తూ ఆమెకు తల్లిదండ్రులు కృష్ణ భారతి అని పేరుపెట్టారు. అన్నప్రాశన కూడా తోటి ఖైదీల సమక్షంలో జైల్లోనే జరిగింది. తొలి 10 నెలల బాల్యం కారాగారంలోనే గడిచింది.

## బోర్డు తిప్పేసిన సత్య సూర్య బ్యాంకర్స్ హేమంత్ సెల్ఫీ వీడియో విడుదల






**కొత్తపేట, పెన్ పవర్, మార్చి 23:**సుమారుగా నెల పదిహేను రోజులు క్రితం బోర్డు తిప్పేసి కనిపించకుండా పోయిన సత్య సూర్య బ్యాంకు చెందిన వాటాదారుడు కూర్మదాసు హేమంత్ సెల్ఫీ వీడియో విడుదల చేశారు.ఆ వీడియోలో హేమంత్ మాట్లాడుతూ రెండు రోజుల్లో కొత్తపేటకు వస్తానని,కుమారస్వామి అనే వ్యక్తి బెదిరింపు లతో ప్రాణ భయంతో పారిపోయానని,వాసు అనే వ్యక్తి దగ్గర రియల్ ఎస్టేట్ కోసం తన బావ కుమారస్వామితో కలిసి పెట్టుబడులు పెట్టామని తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నష్టం రావడంతో వాసు అనే వ్యక్తి ఎక్కడికో వెళ్లిపోయాడని తెలిపాడు. ఆవేదన చెందుతూ ప్రతీ ఒక్కరి బంగారాన్ని తిరిగి ఇచ్చేస్తానని,బంగారు వస్తువులు ఎవరివి కూడా కరిగించలేదని,తన షాప్ లో తాకట్టు పెట్టిన బంగారం భద్రంగానే ఉందని చెప్పాడు.తనతో పాటు మిగిలిన ఇద్దరి పార్టనర్స్ దగ్గర అందరి వస్తువులు ఉన్నాయని,కొత్తపేట పోలీసుస్టేషన్ కి వచ్చి ప్రతి ఒక్కరి బంగారం తిరిగి ఇచ్చేస్తానని,రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నష్టం రావడం వల్లే తాను పారిపోయినట్లు చెప్పాడు.తన షాప్ లో తాకట్టు పెట్టిన బంగారం భద్రంగానే ఉందని చెప్పాడు. తనతో పాటు వాటాదారులైన శ్రీకాకుళపు రాము, అతని తండ్రి సత్తిబాబు దగ్గర కొంత బంగారం ఉంచానని చెప్పాడు. ఏ ఒక్కరి బంగారం తాను కరిగించలేదని తెలిపాడు. ప్రతి ఒక్కరకి బంగారాన్ని తిరిగి ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. మరో రెండు రోజుల్లో పోలీసులకు లొంగిపోయి వివరాలన్నీ చెబుతానన్నాడు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు: జెసి

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మార్చి 23:**ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ముందస్తు చర్యలు తీసుకున్నామని పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ అన్నారు. ఆదివారం ఆయన తాడేపల్లిగూడెం మండలం మోదుగుగుంట గ్రామంలో వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. వరి కోతలు ఎన్ని రోజుల్లో వస్తాయని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలాఖరు నుండి వరి కోతలు మొదలవుతాయని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి వారం నుండి ధాన్యం కొనుగోలు చేయడానికి ముందస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. రబీ సాగుకు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మొదటి వారానికల్లా సిద్ధం చేయాలని రైతు సేవా కేంద్రాలకు సంబంధించిన సిబ్బంది పూర్తిస్థాయిలో నియమించాలని అధికారులను ఆదేశించారు. అలాగే గోనె సంచులు, జిపిఎస్ పరికరాలు, హమాలీలు, వాహనాలు, ఏర్పాటు చేసుకుని సిద్ధంగా ఉండాలన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా అన్ని రకాల ధాన్యాన్ని సేకరించటం జరుగుతుందన్నారు. 17 శాతం లోపు నాణ్యత ప్రమాణాలను పాటించి శుద్ధి చేసిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రైతు సేవ కేంద్రాల వద్ద మిల్లు వద్ద ఒకే రకమైన కంపెనీకి చెందిన తేమ శాతం పరికరాలను ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఆర్ ఎస్ కె లకు వెళ్ళనవసరం లేకుండా పారదర్శకమైన సేవలను అందించాలని, ఆన్లైన్ వాట్సాప్ చాట్ సేవలను ప్రభుత్వం కల్పించడం జరిగింది రైతులు సద్వినియోగం



చేసుకోవాలన్నారు. సాధారణ రకం క్వింటాకు 2,300 రూపాయలు, ఏ గ్రేడ్ రకం క్వింటాకు 2,320 రూపాయలు మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మిల్లులకు ధాన్యం తోలిన 48 గంటలలో రైతులు ఎకౌంట్లో డబ్బులు పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. రైతులు మధ్య దళారులు నమ్మి మోసపోకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని సూచించారు. పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు పై అవగాహన కల్పించాలని ఏప్రిల్ మొదటి వారంలో ధాన్యం సేకరణ కేంద్రాలను సిద్ధం చేసి డివిజన్ మండల గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి రవి సీజన్లో ధాన్యం కొనుగోలుకు సంసిద్ధులు కావాలని సంబంధిత శాఖల అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో వ్యవసాయ సహాయ సంచాలకులు పి.మురళీకృష్ణ, ఎం ఏ ఓ ఆర్ఎస్ ప్రసాద్, తహశీల్దార్ ఎం సునీల్ కుమార్, వీ ఎ వోలు, వీఆర్వోలు, రైతులు తదితరులు ఉన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కంబాల 1,20,000 రూపాయల విరాళం





**గోకవరం, పెన్ పవర్,మార్చి 23:** కోరుకొండ మండలంలో పలు ఆలయాల అభివృద్ధికి విశ్వహిందూ దర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 1,20,000 రూపాయలు విరాళంగా అందజేశారు. కోరుకొండ మండలం గాడాల గ్రామంలోని దేవి అమ్మవారి ఆలయానికి రంగులు వేయించడానికి 1,70,000 రూపాయలు వరకు ఖర్చవుతుందని, ఇందులో 70,000 వేలు రూపాయలు గ్రామస్తులు భక్తుల నుంచి విరాళంగా సేకరించడం జరిగిందని, మిగతా నగదు సహాయం చేయాలని ఆచంట వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి కోరగా, స్పందించిన ఆయన ఆదివారం గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద కమిటీ సభ్యులకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావుని సాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు. అలాగే కోరుకొండలోని కోదండ రామాలయం ఆలయానికి రంగులు వేయించడానికి 1,20,000 రూపాయలు ఖర్చు అవుతుందని సహాయం చేయాలని గ్రామస్తులు అరవాల రాజు, చలం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావుని కోరగా, తొలుత అడ్వాన్స్ గా వారికి 20,000 రూపాయలు నగదును విరాళంగా శనివారం రాత్రి సీఎండీ కార్యాలయం వద్ద అందజేశారు. మిగిలిన నగదు త్వరలో అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, నాయకులు బత్తుల నానాజీ, ప్రగఢ ప్రభా, పసల గణేష్, కమిటీ సభ్యులు రుద్రం వెంకటేష్, లంకా సతీష్, అడ్డాల వీరపండు, గణ ప్రసాద్, బొడ్డీపల్లి నాగేశ్వరరావు, శివ, శ్రీనివాసరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం

శాసనసభ్యులు వనమాడి కొండబాబు




**కాకినాడ.పెన్ పవర్ మార్చి 23 :**మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసమని, క్రమశిక్షణ దాతృత్వం ధార్మిక చింతనలు కలయికే పవిత్ర రంజాన్ మాసం అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఆదివారం సాంబమూర్తి నగర్ రెవిన్యూ కాలనీ హబిబియా మసీద్ నందు నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొన్నారు. ముందుగా పేదలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేస్తూ ఇతరులకు సాయం చేస్తూ పండుగ జరుపుకుంటారని, ఆ అల్లా ఆశీస్సులతో ప్రతి ఇంట సుఖ సంతోషాలు కలగజేయాలని ఆ అల్లాను కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హబీబియా మసీద్ కమిటీ అధ్యక్షులు జిలాని సాబ్, ఎం.ఏ. తాజుద్దీన్, ఎస్కే రహీమ్, ఎం.డి. అన్సర్, ఎం.డి ఖాన్, అశ్రీఫ్ ఆలీ, ఎల్.కె.కస్మూర్, ఒమ్మి బాలాజీ, తుమ్మల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 23 :**కాకినాడ గుడారిగుంట లో గల కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ గారి కార్యాలయం వద్ద రూరల్ నియోజకవర్గం పరిధిలో గల 6 గురు కి 11 లక్షల 97వేల 673 రూపాయలు ముఖ్య మంత్రి సహాయనిది ద్వారా మంజూరు అయిన చెక్ లను కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ చేతుల మీదుగా లబ్ధిదారులు (చంపతి సత్యవతి, కంటిపూడి వెంకట రత్నం, చిక్కాల రాజేశ్వరి, పెంకే వరలక్ష్మి, దేవిశెట్టి వెంకటేష్) లకు అందజేశారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ,అభివృద్ధి పథకాలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు.గత ప్రభుత్వ అసమర్థ పాలన అనాలోచిత నిర్ణయాల వల్ల ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్న కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తుందన్నారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులు,జన సైనికులు తదితరులుపాల్గొన్నారు.

## జిజిహెచ్ కాకినాడలో రొమ్ము క్యాన్సర్ చికిత్సపై వర్క్ షాప్




పాల్గొన్న ప్రముఖ వైద్యులు

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 23 :**ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కాకినాడ జనరల్ సర్జరీ విభాగము నందు రొమ్ముకు సంబంధించిన వ్యాధులు,రొమ్ము క్యాన్సర్ శస్త్ర చికిత్స (ఆపరేషన్లు) ప్రత్యక్ష ప్రసారంలో వైద్య విద్యార్థులకు బోధించడం జరిగింది. ఈ వర్క్ షాప్ నందు రంగరాయ మెడికల్ కాలేజ్ కాకినాడ ,రాజమండ్రి,అమలాపురం,విశాఖపట్నం ,శ్రీకాకుళం వైద్య కళాశాల నుంచి విద్యార్థులు,డాక్టర్లు పాల్గొనడం జరిగింది.ఈ వర్క్ షాప్ నకు డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు శస్త్ర చికిత్స విభాగపు అధిపతి అధ్యక్షతన డాక్టర్ ఏ .కిషోర్ బాబు ఆధ్వర్యంలో జరిగింది.ఈ వర్క్ షాప్ నకు ముఖ్యఅతిథిగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ డాక్టర్ డి .ఎస్. వి. ఎల్ .నరసింహం,సూపరింటెండెంట్ గవర్నమెంట్ హాస్పిటల్ డా. లావణ్య కుమారి డా.విష్ణువర్ధన,డా.విఠల్ డా.కే. బాబ్జి ,డా.పి .వి .బుద్ధ, డాక్టర్ రవి కమల్ ,డాక్టర్ వెంకటరెడ్డి, ప్రసిద్ధ క్యాన్సర్ సర్జన్ డాక్టర్ సౌమ్య అపోలో హాస్పిటల్ హైదరాబాద్ డాక్టర్ ప్రశోబ మెడికవర్ హాస్పిటల్, కాకినాడ డాక్టర్ నరేంద్ర గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కాకినాడ మొదలగువారు శస్త్ర చికిత్స చేసి చూపించినారు. దీని వలన క్యాన్సర్ శస్త్ర చికిత్స కు సంబంధించిన ఎన్నో మెళుకువలు విద్యార్థులు నేర్చుకున్నారు.ఈ వర్కుషాపు నందు డా.శైలజ రాణి,డా.శివ రామకృష్ణ, డా.మైథిలిదేవి,డా.శైలజమొదలగు వైద్యనిపుణులు పాల్గొన్నారు.ఈ రకమైన వర్క్ షాప్ లు వైద్య విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ఇలాంటివి నిర్వహించడం వలన వైద్య విద్యా ప్రమాణాలను పెంచ వచ్చని ఈ సందర్భంగా డాక్టర్ డి. యస్.వి.యల్ నరసింహం అన్నారు.

## రాయవరపు కవిత 'చూపుల్ని చంపే దృశ్యాలు'కు ప్రథమ బహుమతి

అభినందించిన ప్రముఖులు

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 23 :**అంతర్జాతీయ కవితా దినోత్సవం సందర్భంగా అరసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సంగమం సాంస్కృతిక వేదిక మండపేట వారు నిర్వహించిన కవిత పోటీలలో కాకినాడ నారాయణ విద్యాసంస్థల డివిజనల్ ఇంచార్జ్ రాయవరపు వీర వెంకట రాజా రాసిన 'చూపుల్ని చంపే దృశ్యాలు 'అనే కవితకు ప్రథమ బహుమతి లభించింది.సుమారు అన్ని జిల్లాల నుండి 100కు పైగా కవులు ఈ పోటీలలో పాల్గొన్నారు. దీని నిమిత్తం అరసం, సంగమం సంస్థలు కలిసి ఉగాది కవితా పురస్కారం-2025 అరసం కోనసీమ జిల్లా అధ్యక్షులు గండిపాముల ప్రసాద్ సంగమం సాంస్కృతిక వేదిక మండపేట వ్యవస్థాపకులు డాక్టర్ చల్లా రవికుమార్ చేతుల మీదుగా దీనిని అందజేశారు. ఈ పోటీకి ప్రముఖ గోదావరి కవి సాహితీ గోదావరి



అధ్యక్షులు డాక్టర్ ర్యాలీ శ్రీనివాసరావు, గౌరవ్ సామాజిక కార్యకర్తలు న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు. పోటీలలో ద్వితీయ బహుమతిని బొమ్మ కంటి విజయ మోహన్, తృతీయ బహుమతిని గరిమెళ్ళ శ్రీలక్ష్మి లకు అందజేశారు. విజేతలను అరసం అధ్యక్షులు స్వామి ప్రసాద్ ,సంగమం వ్యవస్థాపకులు రవికుమార్ లు అభినందించారు.

## పక్షులకు నీటిమడుగులు ఏర్పాటు చేసిన ఆదిత్య డిగ్రీ విద్యార్థులు



అభినందించిన డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 23 :** స్థానిక ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో పక్షులకు నీటి,ఆహార మడుగులను ఏర్పాటు చేసినట్లు ఆదిత్య డిగ్రీ ,పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. వేసవి సమీపించడం వల్ల పక్షులు నీటికి, తిండి గింజలకు ఇబ్బంది పడే పరిస్థితి ఉంటుందని విద్యార్థులు నీటిమడుగులను తయారుచేసి పక్షులకు ఇబ్బంది కలగకుండా చేయాలని అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు అన్నారు.గత నెలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించి వారు తయారు చేసిన నీటిమడుగులను చెట్ల కొమ్మలకు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద జంతువులకు, పక్షులకు నీరు అందుబాటులో ఉండేలా చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి తెలిపారు.వినూత్నమైన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు,ఐ గౌరీ ప్రియ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేడు మరిడమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

**పెద్దాపురం, పెన్ పవర్, మార్చి 23 :** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ అమ్మవారి హుండీల ఆదాయాన్ని ఈనెల 24వ తేదీన లెక్కించనున్నట్లు దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ, రెవెన్యూ, పోలీస్ అధికారుల సమక్షంలో ఈ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.



## ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 23 :**జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ బాలాజీ చెరువు నందు ఆటో స్టాండ్ వద్ద ఉన్న ఆటో డ్రైవర్స్ కి ట్రాఫిక్ నియమ నిబంధనలపై కాకినాడ ట్రాఫిక్ పోలీస్ అవగాహనా సదస్సు ను నిర్వహించారు. కాకినాడ ట్రాఫిక్-1 సీఐ ఎన్ రమేష్, ట్రాఫిక్ ఎస్ఐలు బాలాజీ, కుమార్ సిబ్బంది కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ నందు ఆటో డ్రైవర్స్ కు, ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్ పైన,కొత్త ట్రాఫిక్ జరిమానాల పైన ఎన్ హెచ్ ఆర్ సి పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

## మత్తుపదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలి.




**కాకినాడ.పెన్ పవర్ మార్చి 23 :** మత్తుపదార్థాల వినియోగానికి యువత దూరంగా ఉండాలని మానసిక వైద్య నిపుణులు డా.వరప్రసాద్ పేర్కొన్నారు. రంగారాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.డీఎస్వీఎల్ నరసింహం ఆదేశానుసారం డిఎఫ్ఏపీ నోడల్ అధికారి, మానసిక వైద్యులు డా.వర ప్రసాద్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు వ్యతిరేక అవగాహనా ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్ డా.శశి ప్రారంభించగా 300 కు పైగా రంగరాయ వైద్య మరియు నర్సింగ్ విద్యార్థినీ విద్యార్థులు కళాశాల ప్రాంగణం నుంచి ర్యాలీగా బయలు దేరి వివిధ అవగాహనా నినాదాలు ప్రదర్శిస్తూ భానుగుడి జంక్షన్ కు చేరుకున్నారు.ఎన్ఎస్సెస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. సౌమ్య మరియు నర్సింగ్ కాలేజీ అధ్యపకురాలు మాధవి పర్యవేక్షించారు.రాష్ట్రంలో ఉన్న ప్రతి కాలేజీ కూడా మత్తు పదార్థాలనవినియోగానికి దూరంగా ఉండాలన్నారు ప్రతి విద్యార్థి కూడా ప్రజలకి అవగాహన కలిగించే విధంగా ఉండాలనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని డా. వర ప్రసాద్ తెలియచేశారు.

## వరకట్న వేధింపుల పై కేసు నమోదు

**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 23:** మండలం లో ఉచ్చిలి గ్రామానికి చెందిన తీపర్తి భవాని, పేపర్ గ్రామానికి చెందిన తీపర్తి సత్యనారాయణ తో 2018 సంవత్సరంలో వివాహం జరిగినది. వీరికి ఒక కుమార్తె భర్త పెయింటింగ్ పని చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. పెళ్లి సమయంలో రెండు లక్షల కట్నం, 50,000 ఆడపడుచు కట్నం భర్తకు ఇచ్చారు. కొద్దిరోజులుగా మద్యానికి బానిస అయ్యి అదనపు కట్నం కోసం వేధించడం మొదలుపెట్టాడు. భర్త అత్తమామలతో వేధింపులు భరించలేక భవాని ఆత్రేయపురం స్టేషన్ లో ఆదివారం ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు పై స్పందించిన పోలీసులు భర్త అత్తమామల, ఆడపడుచులు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, ఎస్సై ఎస్ .రాము తెలిపారు.

# బోర్డర్ లో ఏఐ రోబోలు.. ఏమేమి చేస్తాయంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ సరిహద్దుల వద్ద నిత్యం సైన్యం పహారా కాస్తుందనే సంగతి తెలిసిందే. అయితే... ఇకపై బోర్డర్ దగ్గర భద్రతను నిర్వహించడానికి అస్సాంలోని గువాహటి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) పరిశోధకులు అధునాతన రోబోలను అభివృద్ధి చేశారని అధికారులు తెలిపారు. ఈ రోబోలు ఏ స్థాయిలో పెర్ఫార్మ్ చేస్తాయనేది వెల్లడించారు.అవును... బోర్డర్ లో సెక్యూరిటీ కోసం అస్సాంలోని ఐఐటీ పరిశోధకులు అధునాతన రోబోలను అభివృద్ధి చేశారు. అత్యంత సవాళ్లతో కూడిన అంతర్జాతీయ సరిహద్దులను నిరంతరం పర్యవేక్షించడానికి ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత రోబోలు అద్భుతంగా పనిచేస్తాయని.. ఈ ఏఐ ఆధారిత నిఘాతో చాలా ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.ఐఐటీలోని డీఏ స్పాటియో రోబోటిక్ లాబొరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ అనే స్టార్టప్ అభివృద్ధి చేసిన ఈ రోబోలు రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ నుంచి గుర్తింపు పొందినట్లు తెలుస్తోంది. భారత సైన్యం ఇప్పటికే ఈ నిఘా వ్యవస్థ కోసం ఫీల్డ్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన డీఏ స్పాటియో రోబోటిక్ లాబొరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ అర్నబ్ కుమార్ బర్మాన్... మాన్యువల్ పెట్రోలింగ్ పై ఆధారపడే సంప్రదాయ భద్రతా చర్యలకు భిన్నంగా ఈ రోబోలు స్వయంప్రతిపత్త వ్యవస్థను కలిగి ఉంటాయని అన్నారు. ఇవి అన్ని వాతవరణ పరిస్థితుల్లో సమర్థవంతంగా పనిచేస్తాయని తెలిపారు.అంతర్జాతీయ సరిహద్దుల్లో దుండగులు డ్రోన్లను పంపడం, చొరబాట్లకు ప్రయత్నించడం వంటివి చేసినప్పుడు ఈ రోబోల సెన్సార్లు వెంటనే గుర్తిస్తాయని.. అలర్ట్ చేస్తాయని అర్నబ్ కుమార్ తెలిపారు. నావిగేషన్, ఏఐ ఆధారిత నిఘాతో కూడిన ఈ వ్యవస్థ సరిహద్దు రక్షణ, కీలకమైన మౌలిక సదుపాయాల నిఘా విప్లవాత్మక మార్పు కానుందని అన్నారు.ఇదే సమయంలో... జాతీయ, అంతర్జాతీయ భద్రత విషయంలో ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవడానికి ఏఐ ఆధారిత అత్యాధునిక నిఘా పరికరాలను అభివృద్ధి చేయాలనేది తమ లక్ష్యమని పేర్కొన్నారు.

# ప్రజలు మార్కులు వేస్తేనే ... యనమల సంచలన కామెంట్స్ !



**హైదరాబాద్ పెన్ పవర్:** టీడీపీ పుట్టిన నాటి నుంచి ఆ పార్టీలోనే ఉంటూ వచ్చిన సీనియర్ నేతలలో యనమల రామక్రిష్ణుడు ఒకరు. ఆయన ఈ రోజుకీ పొలిట్ బ్యూరో మెంబర్ గా ఉన్నారు. ఆయన లేని టీడీపీ కేబినెట్ 2024ది కావడం విశేషం. ఎన్నో సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవులు అనేకం చేపట్టిన యనమల రెండు టెర్ములు 12 ఏళ్ళ పాటు ఎమ్మెల్సీగా వ్యవహరించారు. ఆయన తాజాగా రెండవ పర్యాయం ఎమ్మెల్సీగా తన పదవీ కాలం పూర్తి చేసుకున్నారు. ఈసారి ఆయనకు రెన్యూల్ చేస్తారని అనుకున్నా కుదరలేదు. దాంతో చివరి రోజు పదవీ విరమణ చేసిన ఎమ్మెల్సీల కోసం ఏర్పాటు చేసిన వీడ్కోలు మీటింగ్ కి కూడా ఆయన గైర్ హాజరు అయ్యారు. అంతే కాదు బడ్జెట్ సెషన్ చివరి రోజున నిర్వహించిన ఫోటో సెషన్ కి కూడా హాజరు కాలేదు. దాంతో యనమల మళ్ళీ ఎమ్మెల్సీగా చాన్స్ దక్కలేదన్న దాని మీద ఆగ్రహంతో ఉన్నారని అందుకే సీఎం చంద్రబాబు తో ఫోటో సెషన్ కి సైతం రాలేదని ప్రచారం సాగింది ఈ నేపథ్యంలో ఒక యూట్యూబ్ చానల్ కి ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో ఆయన అనేక అంశాలను ప్రస్తావించారు. మరీ ముఖ్యంగా తాను ఫోటో సెషన్ కి గైర్ హాజరు కావడం మీద మాట్లాడుతూ తనకు ఆరోగ్యం సరిగ్గా లేనందువల్లనే వెళ్ళలేదని అన్నారు. ఇందులో వేరే విషయం ఏమీ లేదని అన్నారు. ఇక తాను తన పదవీ కాలాన్ని సక్సెస్ ఫుల్ గా పూర్తి చేసుకున్నాను అని చెప్పారు. తనకు ఎంతో సంతృప్తి ఉందని అన్నారు. తన వయసు ఏడు పదులు దాటిందని అన్నారు ఇంకా పరుగులు పెట్టమంటే ఈనాటి యువతతో సాటిగా పరుగులు పెట్టలేమని అన్నారు. యంగ్ స్టర్స్ రావాలని కోరుకునే వారిలో తాను ఒకరిని అన్నారు. టీడీపీ మరో నాలుగు దశాబ్దాల పాటు బలంగా కొనసాగాలీ అంటే కొత్త రక్తం రావాల్సిందే అన్నారు.తనకు రాజకీయాల్లో తెలిసింది ఒక్కటే పార్టీ ఒక్కటే గుర్తు అని ఆయన అన్నారు. తాను టీడీపీని సైకిల్ ని తప్ప మరో వైపు చూసేది ఈ జనంలో లేదని అన్నారు. మరో వైపు చూస్తే తునిలో తన కుమార్తె దివ్య చక్కగా పనిచేస్తున్నారని తెలిపారు. ఆమె ఉన్నత విద్యావంతురాలు అని ఆమె నియోజకవర్గంలో అభివృద్ధి పట్ల నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు.

తన వరకూ చూస్తే పార్టీ కోసమే పనిచేస్తాను అని యనమల చెప్పారు. పనిచేసే ఓపిక అయితే ఉందని ఆయన అన్నారు. అందువల్ల పార్టీ పరంగా ఏ బాధ్యత ఇచ్చినా సిద్ధమని చెప్పారు. అంటే యనమల 2026లో ఖాళీ అయ్యే రాజ్యసభ సీట్ల మీద చూస్తున్నారని అంటున్నారు.ఆ పదవి ఇస్తే ఆయన పెద్దల సభకు వెళ్ళాలని అనుకుంటున్నారని అంటున్నారు. మరి ఆ విధంగా పార్టీ యనమలను రాజ్యసభకు ఎంపిక చేస్తుందా అన్నది చూడాలి. మరో వైపు చూస్తే యనమల వైసీపీ అధినేత జగన్ తీరు మీద విమర్శలు గుప్పించారు. జగన్ కి ప్రతిపక్ష హోదా అన్నది రాదని అన్నారు. కోరం ప్రకారం 18 మంది సభ్యులు ఉంటేనే లీడర్ ఆఫ్ అపోజిషన్ పదవి దక్కుతుందని అన్నారు. జగన్ కి కూడా ఆ విషయం తెలుసు అని అయినా ఆయన దానిని రాద్ధాంతంగా చేస్తున్నారని అన్నారు. తాను మళ్ళీ అధికారంలోకి వస్తే అధికారుల సంగతి చూస్తాను అని జగన్ అనడం పట్ల యనమల ఫైర్ అయ్యారు. బెదిరింపు రాజకీయాలు ప్రజాస్వామ్యంలో కుదిరేవి కావని అన్నారు.అయినా మరో నాలుగేళ్ళకు పైగా కూటమి అధికారంలో ఉంటుందని అప్పటిదాకా వైసీపీని ఎలా నిలుపుకుంటారో కూడా జగన్ ఆలోచించుకోవాలని అన్నారు. ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు లోకేష్ దాకా చూసిన యనమల ఆ ముగ్గురిలో ఎవరికి ఎన్ని మార్కులు వేయాలన్న దాని మీద మాట్లాడుతూ మార్కులు వేయాల్సింది తాను కాదని ప్రజలు అని చెప్పారు. ప్రజలు మార్కులు వేస్తేనే ఎవరైనా ఎంతటి స్థాయిలో అయినా ఉండగలరని అన్నారు. మొత్తానికి చూస్తే యనమల అసంతృప్తితో కొంత ఉన్నా కూడా టీడీపీలో తనకు అవకాశాలు ఏమైనా దక్కకపోతాయా అన్నది ఆలోచిస్తున్నారని అంటున్నారు.

# ‘రోజంతా నైటీ వేసుకోమంటున్నాడు’... భర్తపై భార్య పోలీసులకు ఫిర్యాదు!

**హైదరాబాద్ పెన్ పవర్:** గుజరాత్ లోని అహ్మదాబాద్ లోగల జుహాపురాకు చెందిన 21 ఏళ్ల ఓ మహిళ.. తన భర్త, అత్తమామలు వేధింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేసింది. ఇంట్లో ఉన్నప్పుడు రోజంతా నైటీ ధరించాలని భర్త బలవంతం చేస్తున్నాడని.. తాను ఎప్పుడు పడుకోవాలో, ఎప్పుడు నిద్రలేవాలో ఆయనే డిసైడ్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది!

అవును... 2023 మే నెలలో సౌదీ అరేబియాలో ఆ మహిళకు, ఓ డాక్టర్ కు వివాహం అయ్యింది. వివాహం తర్వాత ఆ మహిళ బాపునగర్ కు వెళ్లింది. అక్కడ భర్త, అత్తమామలతో నివసిస్తుంది! ఈ క్రమంలో తన భర్త డాక్టర్ అని, తాగుడుకు బాగా బానిసైపోయాడని, మాటలతో దూషించాడని ఆమె ఆరోపించింది.ఈ సమయంలో అత్తమామలకు అతని ప్రవర్తనపై ఫిర్యాదు చేస్తే... వారు కూడా అతనికే మద్దతు ఇచ్చి, మరింత దుర్భాషలాడటం ప్రారంభించారని ఆమె ఆరోపించారు. తాను ఎప్పుడు నిద్రపోవాలి, ఎప్పుడు లేవాలి అన్నీ ఆయనే నియంత్రిస్తున్నాడని.. ఆయన పడుకునే ముందు అతని కాళ్లకు మసాజ్ చేయాల్సి వస్తోందని కూడా ఆమె పేర్కొంది.ఈ క్రమంలో... గత ఏడాది మే నెలలో ఫ్యామిలీ అంతా కాశ్మీర్ కు వెళ్లి వచ్చిన తర్వాత పరిస్థితి మరింత దిగజారిందని.. ఆ ట్రిప్ తర్వాత తాను తన పుట్టింటికి తిరిగి వచ్చేసినట్లు తెలిపారు. ఈ సమయంలో మధ్యవర్తిత్వం కోసం ప్రయత్నించినప్పటికీ ఆమె భర్త రాజీకి ప్రయత్నించలేదని ఆమె ఆరోపించారు.దీంతో... తాజాగా ఆమె వెజల్పూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆమె చేసిన ఆరోపణలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే... ఆమె భర్త నుంచి కానీ, ఆ ఫ్యామిలీ మెంబర్స్ నుంచి కానీ ఎలాంటి ప్రకటనలు వెలువడలేదు!



# తాలిబాన్ నాయకుడికి స్వేచ్ఛ... ట్రంప్ సంచలన నిర్ణయం ఎందుకంటే..?

**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ఎన్నో సంచలన నిర్ణయాలు తీసుకొన్న సంగతి తెలిసిందే. ఇందులో కొన్ని ప్రపంచ దేశాలకు షాకిస్తే.. కొన్ని అమెరికా పౌరులకూ షాకిచ్చాయని చెబుతారు. ఈ సమయంలో తాలిబాన్ కీలక నాయకుడి విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు.అవును... అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు తీసుకున్న అనంతరం డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకొంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. ఆ జాబితాలో మరో నిర్ణయం చేరింది. ఇందులో భాగంగా... తాలిబాన్ కీలక నాయకుడికి ట్రంప్ స్వేచ్ఛను ప్రసాదించారు. గతంలో అతడిపై ప్రకటించిన క్యాష్ రివార్డును ఎత్తివేశారు.వివారాల్లోకి వెళ్తే... తాలిబాన్ కీలక నాయకుడు సిరాజుద్దీన్ హక్కానీపై గతంలో 10 మిలియన్ డాలర్ల బహుమతిని అమెరికా ప్రకటించింది. ఎవరైనా సరే అతడిని పట్టిచ్చినా.. లేదా, అతడు ఎక్కడున్నాడనే సమాచారాన్ని తెలియజేసినా ఈ రివార్డు దక్కించుకోవచ్చని తెలిపింది. అయితే... తాజాగా ఆ రివార్డును ట్రంప్ సర్కార్ ఎత్తేసింది.ఈ సందర్భంగా.. తమ చెరలో ఉన్న దేశస్తుడిని విడుదల చేసిన నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని ఆఫ్ఘనిస్తాన్ హోం మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అబ్దుల్ మతీన్ ఖనీ తెలిపారు.వాస్తవానికి 2008లో ఆఫ్ఘన్ రాజధాని కాబుల్ లోని సెరెనా హోటల్ లో అమెరికా పౌరుడు డేవిడ్ హెస్లాతో పాటు ఆరుమంది మృతికి హక్కానీ ప్రధాన సూత్రధారి. ఆ తర్వాత అతన్ని హిట్ లిస్ట్ లో చేర్చింది అమెరికా. ఈ నేపథ్యంలో.. రెండేళ్లుగా అమెరికా చెరలో మగుతున్న అమెరికా పౌరుడు జార్జ్ గ్లెజ్మాన్ ను రిలీజ్ చేసినట్లు ఆఫ్ఘన్ ప్రభుత్వం తెలిపింది.గత వారమే అతనికి విముక్తి కల్పించినట్లు పేర్కొంది. దీని తర్వాత సిరాజుద్దీన్ పై విధించిన నగదు బహుమతిని అమెరికా ఎత్తేసింది. ఈ చర్చలకు ఖతర్ మధ్యవర్తిత్వం వహించగా.. జార్జ్ ని విడిపించడానికి రంగంలోకి దిగిన ట్రంప్.. హక్కానీ విషయంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.





# మర్రి తర్వాత వైసీపీకి గుడ్ బై చెప్పే ఎమ్మెల్సీ ?

**హైదరాబాద్ పెన్ పవర్:** పాంచ్ పటాకా అన్నట్లుగా అయిదురుగు ఎమ్మెల్సీలు వైసీపీని వీడిపోయారు. దీనికి పోతుల సునీత తోవ తీశారు. అదే బాటలో కర్రి పద్మశ్రీ, కళ్యాణ్ చక్రవర్తి, జయమంగళ వెంకటరమణ నడిచారు. లేటెస్ట్ గా చూస్తే కనుక వైఎస్సార్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు అయిన మర్రి రాజశేఖర్ పార్టీని వీడి వెళ్ళారు.

ఇపుడు ఆరవ ఎమ్మెల్సీ ఎవరా అని చర్చ అయితే జోరుగా సాగుతోంది. అయితే ఆ ఆరవ ఎమ్మెల్సీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వారే అవుతారని అంటున్నారు. ఆయన మూడు దశాబ్దాల రాజకీయ జీవితం కలిగిన సీనియర్ మోస్ట్ నేత తోట త్రిమూర్తులు అని ప్రచారం సాగుతోంది.ఆయన 1994లో తొలిసారి రామచంద్రపురం నుంచి గెలిచారు. ఆ తరువాత అనేక సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన టీడీపీ కాంగ్రెస్ ప్రజారాజ్యం వైసీపీ ఇలా పార్టీలు ఎన్నో మారారు. ఇక ఆయన వైసీపీలోకి వచ్చాక ఎమ్మెల్సీ పదవి దక్కింది.ఇవన్నీ ఇలా ఉంటే ఇంతటి సీనియర్ నేత అయినా మంత్రి కావాలన్న కోరిక అయితే ఆయనకు తీరలేదు. ఇపుడు ఆయన తన కుమారుడిని రాజకీయ వారసుడిగా చూసుకోవాలని చూస్తున్నారు. మరో వైపు చూస్తే ఆయన జనసేనలోకి వెళ్తారని ప్రచారం పెద్ద ఎత్తున వ్యాపిస్తోంది.

ఆయన జిల్లాలో వైసీపీ తరఫున గట్టిగా మాట్లాడుతున్నా అమరావతికి వెళ్తే మాత్రం టోన్ మారుతోందని అంటున్నారు. ఇటీవల బడ్జెట్ సెషన్ సందర్భంగా ఆయన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో సన్నిహితంగా మెలగడంతో ఆయన రూట్ ఎటు వైపు అన్నది మరింతగా చర్చకు వస్తోంది.



పైగా సామాజిక వర్గాల పరంగా జనసేనకు గోదావరి జిల్లాలో ఆదరణ అధికంగా ఉన్న చోట ఆ పార్టీని కాదని వేరే పార్టీ నుంచి రాజకీయం చేయడం కష్టమే అన్నది ఒక సామాజిక వర్గం వారి ఆలోచనగా ఉంది అని అంటున్నారు. ఇక తోట త్రిమూర్తులు విషయం తీసుకుంటే ఆయన వైసీపీలో ఉండలేకపోతున్నారని అంటున్నారు.చాలా కాలంగా ఆయన జనసేనలో చేరుతారని ప్రచారం అయితే పెద్ద ఎత్తున సాగుతూ వచ్చింది. అయితే వైసీపీ ఎమ్మెల్సీలు రాజీనామాలు చేసినా వాటిని చైర్మన్ ఆమోదించక పోవడంతోనే తోట వంటి వారు వెనక్కి తగ్గుతున్నారు తప్ప ఆలోచనలు వేరేగా ఉన్నాయనే అంటున్నారు.ఇంకో వైపు నుంచి చూస్తే కనుక యనమల రామక్రిష్ణుడికి మరోసారి ఎమ్మెల్సీగా చాన్స్ ఇవ్వాలని తోట త్రిమూర్తులు శాసనమండలిలో తన వాయిస్ ని వినిపించడంతో అధికార ప్రతిపక్షాలు రెండూ ఉలిక్కిపడాల్సి వచ్చింది. యనమల టీడీపీ నేత. ఆయనకు మద్దతుగా ఎందుకు తోట తన గొంతుని వినిపించాల్సి వచ్చింది అన్నది మాత్రం అర్థం కావడం లేదని అంటున్నారు.ఇవన్నీ పక్కన పెడితే తోట త్రిమూర్తుల పదవీ కాలం మరో రెండున్నరేళ్ళకు పైగా ఉంది అని అంటున్నారు. తనకు ఇదే హోదాతో కనుక పార్టీ మారినా అవకాశం ఇస్తే కనుక పార్టీ మారేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. అలాగే తన రాజకీయ వారసుడికి టికెట్ మీద హామీ ఇచ్చినా ఆయన గాజు గ్లాస్ అందుకుంటారు అని అంటున్నారు. మొత్తానికి చూస్తే తోట త్రిమూర్తులు మూడు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో నాలుగు పార్టీలు మారారు. అందువల్ల ఆయన పార్టీ మారినా అందులో ఆశ్చర్యం లేదన్న విశ్లేషణలు ఉన్నాయి. చూడాలి మరి ఈ ప్రచారంలో వాస్తవం ఎంత ఉందో.

# వైసీపీని ఖాళీ చేస్తాం...పాత నేత కొత్త సౌండ్ !



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీని ఖాళీ చేయడమే టీడీపీ కూటమి లక్ష్యమని బీజేపీ సీనియర్ నేత రెండోసారి ఎమ్మెల్సీగా అయిన సోము వీర్రాజు బిగ్ సౌండ్ చేశారు. ఏపీలో అభివృద్ధికి వైసీపీ విఘాతం అని కూడా అన్నారు. విశాఖ పర్యటనలో భాగంగా సోము వీర్రాజు వైసీపీ నుంచి వచ్చి చేరిన వారికి బీజేపీ కండువాలు కప్పారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైసీపీని మళ్ళీ జనాలు ఎన్నుకోరని స్పష్టం చేశారు. అసెంబ్లీకి వెళ్ళని వారికి పదవులు ఎందుకు అని జగన్ మీద హాట్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీకి రావాలీ అంటే ప్రతిపక్ష హోదా కావాలని జగన్ కోరుతున్నారని కానీ ఇదే జగన్ కి 2014 నుంచి 2019 మధ్యలో ప్రధాన ప్రతిపక్ష హోదాకు సరిపడా సీట్లు ఇచ్చి జనాలు పంపించారని గుర్తు చేశారు. కానీ అపుడు ఆయన చేసిందేంటి అని సోము నిలదీశారు.జగన్ తొలి మూడేళ్ళు మాత్రమే అసెంబ్లీకి హాజరయ్యారని ఆ తరువాత ఆయన అసెంబ్లీ ముఖం చూడలేదని అన్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చినా జగన్ చేసేది అదే అని తేల్చేశారు. ఏపీలో పాలన గాడిన పెడుతోంది కూటమి ప్రభుత్వమే అని ఆయన అన్నారు. జగన్ ఏలుబడిలో ఏపీ అన్ని రకాలుగా ఇబ్బందుల పాలు అయింది అన్నది జనాలకు బాగా తెలుసు అని సోము వీర్రాజు ఎద్దేవా చేశారు.విశాఖను పాలనా రాజధాని అని చెప్పిన జగన్ విశాఖ అభివృద్ధికి ఒక్క రూపాయి అయినా ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. కేవలం రుషికొండ మీద అయిదు వందల కోట్ల రూపాయలతో విలాసవంతమైన భవనాన్ని ఆయన కట్టుకున్నారని నిందించారు. వైసీపీ వల్ల ఏమీ కాదని తెలిసే జనాలు ఆ పార్టీని ఓడించారని అన్నారు.

ఇక వైసీపీకి వచ్చే ఎన్నికల్లో 20 శాతం ఓట్లు వస్తే గొప్పే అని కూడా ఆయన అన్నారు. ఈసారి వైసీపీ ఓట్లూ సీట్లూ కూడా దారుణంగా తగ్గిపోతాయని ఆయన అన్నారు. వైసీపీ అధినాయకత్వం తీరు కారణంగానే ఇలా జరుగుతోందని అన్నారు.

మొత్తం మీద చూస్తే ఏపీలో వైసీపీని లేకుండా చేస్తామని సోము వీర్రాజు ప్రకటించారు. మూడు పార్టీలే కూటమిగా ఉన్నాయని ఆ పార్టీలదే భవిష్యత్తు అని ఆయన అన్నారు. అంతే కాదు తెలుగు రాష్ట్రాలకు మరీ ముఖ్యంగా ఏపీకి ఏమి చేయాలో ప్రధాని నరేంద్ర మోడీకి బాగా తెలుసు అని ఆయన చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని ఆదుకోవడంలో కేంద్రం ముందుకు వచ్చి అన్ని విధాలుగా కాపాడిందని ఆయన గుర్తు చేశారు.ఇవన్నీ ఇలా ఉంటే ఎమ్మెల్సీ అయ్యాక సోము గొంతు మారిందని అంటున్నారు. ఆయన జగన్ మీద గతంలో ఎన్నడూ లేని విధంగా తీవ్రంగానే విమర్శలు చేస్తున్నారని అంటున్నారు. ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ గా ఉన్నపుడు ఆయన జగన్ మనిషిగా ముద్ర పడ్డారన్నది టీడీపీ వారి వైపు నుంచి అనుమానంగా ఉంది. దాంతో ఈ అనుమానాలను పటాపంచలు చేసేందుకు సోము జగన్ అన్న పేరు ఎత్తితేనే ఆగ్రహంతో ఊగిపోతున్నారు. మరి దీనిని టీడీపీ తమ్ముళ్ళు నమ్ముతారా సోము నిజంగానే ఇంతటి వీరావేశంతోనే వైసీపీ మీద విరుచుకుపడుతున్నారా అంటే చూడాలి మరి.

# ఇదేం కొట్టుడు సామీ: ఉప్పల్‌లో ఇషాన్ కిషన్ మెరుపు సెంచరీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో భాగంగా రాజస్థాన్?తో జరుగుతోన్న మ్యాచ్?లో సన్ రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్స్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. స్పిన్నరా.. పేసరా అనే దానితో సంబంధమే లేకుండా రాజస్థాన్ బౌలర్లను ఊచకోత కోశారు. ముఖ్యంగా టీమిండియా యంగ్ బ్యాటర్ ఇషాన్ కిషన్ ఉప్పల్ స్టేడియంలో పరుగుల వర్షం కురిపించాడు. సెకండ్ డౌన్లో బ్యాటింగ్?కు వచ్చిన ఈ ఝూర?ండ్ డైనమేట్.. మెరుపు సెంచరీ చేశాడు. గ్రౌండ్ నలువైపులా ఫోర్లు, సిక్సర్లు బాదుతూ ఆర్ఆర్ బౌలర్లను ఉతికి ఆరేశాడు. కేవలం 45 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లు బాది సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఈ మ్యాచులో మొత్తం 46 బంతులు ఎదుర్కొన్న ఇషాన్ 11 ఫోర్లు, 6 సిక్సర్ల సహాయంతో 106 పరుగులు చేశాడు. లీగ్ తొలి మ్యాచులోనే కిషాన్ సెంచరీ చేయడం విశేషం. ఈ మ్యాచులో ట్రావిస్ హెడ్ 67, అభిషేక్ వర్మ 24, నితీష్ రెడ్డి 30, క్లాసెన్ 34 పరుగులతో రాణించడంతో సన్ రైజర్స్ హైదరాబాద్ 286 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఐపీఎల్ హిస్టరీలో ఇది సెకండ్ హాయెస్ట్ స్కోర్. ఫస్ట్ హాయెస్ట్ స్కోర్ 287 కూడా హైదరాబాదేది కావడం విశేషం. మరో రెండు పరుగులు చేసి ఉంటే తమ రికార్డ్?ను తామే ఎస్ఆర్?హెచ్ బ్రేక్ చేసేది.

2024 డిసెంబర్లో జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో 26 ఏళ్ల ఇషాన్‌ను సన్ రైజర్స్ హైదరాబాద్ దక్కించుకుంది. ఇతర ఫ్రాంచైజీలతో పోటీ పడి మరీ రూ11. 25 కోట్ల భారీ ధరకు ఇషాన్ ను కొనుగోలు చేసింది. ఇషాన్?కు ఐపీఎల్?లో మంచి ట్రాక్ రికార్డు ఉంది. లాస్ట్ సీజన్లో ఇషాన్ కిషన్ లీగ్ లోనే మోస్ట్ పాపులర్ టీమ్ ముంబై ఇండియన్స్ తరుపున ఆడాడు. మెగా వేలంలో ఎస్ఆర్?హెచ్ ఇషాన్ ను సొంతం చేసుకుంది. ఎస్ఆర్ హెచ్ మేనేజ్మెంట్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని తొలి మ్యాచులోనే మెరుపు సెంచరీతో నిలబెట్టుకున్నాడు ఇషాన్ కిషన్.

# సన్ రైజర్స్ దెబ్బకు ఆర్చర్ విల విల.. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త బౌలింగ్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఉప్పల్ వేదికగా మన బ్యాటర్లు మరోసారి శివాలెత్తారు. రాజస్థాన్ తో జరుగుతున్న తొలి మ్యాచ్ లో సన్ రైజర్స్ బ్యాటింగ్ లో తడాఖా చూపించింది. కలిసొచ్చిన సొంతగడ్డపై ప్రత్యర్థి బౌలర్లను చితకబాదారు. ముఖ్యంగా ఇంగ్లాండ్ స్టార్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ కు చుక్కలు చూపిస్తూ అతనికి పీడకలనే మిగిల్చారు. హైదరాబాద్ బ్యాటర్ల ధాటికి ఆర్చర్ ఏకంగా 76 పరుగులు సమర్పించుకున్నాడు. నాలుగు ఓవర్ల ఫుల్ స్పెల్ వేసిన ఈ ఇంగ్లీష్ బౌలర్ ను ఏ ఓవర్ వదలలేదు. తొలి ఓవర్ లోనే 23 పరుగులు సమర్పించుకున్న ఆర్చర్.. ఆ తర్వాత 12, 22,23 పరుగులు ఇచ్చాడు. ధారాళంగా పరుగులిచ్చిన ఆర్చర్.. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త గణాంకాలు నమోదు చేశాడు. ఐపీఎల్ లో ఇప్పటివరకు ఒకే ఇన్నింగ్స్ లో అత్యధిక పరుగులు ఇచ్చిన రికార్డ్ మోహిత్ శర్మ పేరిట ఉంది. 2024 ఐపీఎల్ లో ఢిల్లీ క్యాపిటల్స్ మోహిత్ శర్మ బౌలింగ్ లో 73 పరుగులు పిండుకున్నారు. తాజాగా ఈ రికార్డును ఆర్చర్ 76 పరుగులతో బ్రేక్ చేశాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. సన్ రైజర్స్ బ్యాటింగ్ లో విరుచుకుపడింది. సొంతగడ్డపై రాజస్థాన్ కు చుక్కలు చూపించింది. వచ్చిన వారు వచ్చినట్టు చితక్కొట్టడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 286 పరుగులు చేసింది. తొలి సారి సన్ రైజర్స్ తరపున ఆడుతున్న ఇషాన్ కిషాన్ 45 బంతుల్లో సెంచరీ చేసి దుమ్ము లేపాడు. అతని ఇన్నింగ్స్ లో 6 సిక్సర్లు, 11 ఫోర్లు ఉన్నాయి. ట్రావిస్ హెడ్ (67) హాఫ్ సెంచరీతో మెరుపులు మెరిపించగా.. క్లాసన్(34), నితీష్ రెడ్డి (30) రాణించారు.

# రాయల్స్ కూడా బాదినా.... సన్ రైజర్స్ దే గెలుపు

- ఉప్పల్ స్టేడియంలో బౌండరీల వర్షం
- భారీ స్కోర్లు నమోదైన మ్యాచ్ లో ఎస్ఆర్ హెచ్ విజేత
- రాజస్థాన్ పై 44 పరుగుల తేడాతో గెలిచిన సన్ రైజర్స్



ఐపీఎల్2025లో సన్ రైజర్స్ హైదరాబాద్ విజయంతో శుభారంభం చేసింది. నేడు రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన భారీ స్కోర్ల మ్యాచ్ లో సన్ రైజర్స్ జట్టు 44 పరుగుల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్ హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 286 పరుగుల రికార్డు స్కోరు నమోదు చేసింది. ఇషాన్ కిషన్ (106 నాటౌట్) అద్భుత సెంచరీ సాధించడం ఇన్నింగ్స్ హైలైట్ గా నిలిచింది. ట్రావిస్ హెడ్ (67), క్లాసెన్ (34), నితీశ్ కుమార్ రెడ్డి (30), అభిషేక్ శర్మ (24) దూకుడుగా ఆడారు. అనంతరం, 287 పరుగుల ఛేజింగ్ లో రాజస్థాన్ రాయల్స్ కూడా ఏమాత్రం తగ్గేదే లే అన్నట్టుగా పోరాడింది. చివరికి 20 ఓవర్లలో 6 వికెట్లకు 242 పరుగులు చేసింది. ఓ దశలో ఇంపాక్ట్ ప్లేయర్ సంజు శాంసన్, వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ ధ్రువ్ జురెల్ క్రీజులో ఉన్నంత సేపు రాజస్థాన్ రాయల్స్ సంచలన విజయం సాధించేలా అనిపించింది. ఓ దశలో 50 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన రాజస్థాన్ జట్టును వీరిద్దరూ ముందుండి నడిపించారు. 4వ వికెట్ కు ఏకంగా 111 పరుగులు జోడించి సన్ రైజర్స్ ను భయపెట్టారు.

శాంసన్ 37 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సులతో 66 పరుగులు చేయగా... జురెల్ 35 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సులతో 70 పరుగులు చేశాడు. అయితే, శాంసన్ ను హర్షల్ పటేల్ అవుట్ చేయగా, జురెల్ వికెట్ ను జంపా తీశాడు. వీరిద్దరూ జట్టు స్కోరు 161 పరుగుల వద్దే వెనుదిరగడం రాజస్థాన్ రాయల్స్ ను దెబ్బతీసింది. చివర్లో హెట్మెయర్ (23 బంతుల్లో 42), శుభమ్ దూబే (11 బంతుల్లో 34 నాటౌట్) ధాటిగా ఆడే ప్రయత్నం చేసినా ఆ పోరాటం సరిపోలేదు. ఆరెంజ్ ఆర్మీ బౌలర్లలో సిమర్జిత్ సింగ్ 2, హర్షల్ పటేల్ 2, మహ్మద్ షమీ 1, ఆడమ్ జంపా 1 వికెట్ తీశారు. రాజస్థాన్ టీమ్ లో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (1) తాత్కాలిక సారథి రియాన్ పరాగ్ (4), నితీశ్ రాణా (11) విఫలమయ్యారు.

ఈ మ్యాచ్ లో రాజస్థాన్ తొలి ఓవర్ నుంచే ధాటిగా ఆడినప్పటికీ కీలక సమయాల్లో వికెట్లు పడడంతో ఛేజింగ్ లో విఫలమైంది. అటు, రాజస్థాన్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ ఓ చెత్త రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగులు సమర్పించుకున్న బౌలర్ గా నిలిచాడు. ఆర్చర్ 4 ఓవర్లు విసిరి ఒక్క వికెట్ కూడా తీయకుండా 76 పరుగులు ఇచ్చాడు.

# బన్నీకి సన్ పిక్చర్స్ వాటా కూడా ఇస్తుందా?



సాక్షి మాలిక్ యొక్క తాజా లుక్ కనిష్టంగా ఉన్నప్పటికీ విస్మరించడం అసాధ్యం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. బడ్జెట్ ఎంత అన్నది ఇంకా క్లారిటీ రాలేదు గానీ వందల కోట్ల ప్రాజెక్ట్ అని తెలుస్తోంది. అయితే ఈసినిమాలో భాగస్వామ్యం కావాలని అల్లు అరవింద్ కొన్ని ప్రయత్నాలు చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. గీతా ఆర్ట్స్ ని సినిమాలో భాగం చేయాలని, సమ ర్పణగా వేయాలని ప్లాన్ చేసినట్లు వార్తలొచ్చాయి. కానీ అందుకు సన్ పిక్చర్స్ అంగీకరించలేదని తెలిసింది. ఇలా భాగస్వామ్యం కుదరకపోవడంతో బన్నీ ఆ సినిమా చేయడం లేదని కూడా మీడియాలో ప్రచారం జరిగింది. ప్రాజెక్ట్ రద్దవుతుందని...అందుకు కారణం ఒప్పందం కుదరకపోవడంతోనేనని కోలీవుడ్ మీడియాలో వార్తలొచ్చాయి. అటుపై కొన్ని రోజులకు బన్నీకి భారీ పారితోషికం ఆఫర్ చేసి అన్ని సమస్యలను పరిష్కరించుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. తాజాగా ఈ సినిమాకి బన్నీ 170 కోట్లకు పైగా పారితోషికం తీసుకుంటున్నట్లు వార్తలొస్తున్నాయి. అలాగే సినిమాలో 15 శాతం వాటా వచ్చేలా సన్ పిక్చర్స్ తో ఒప్పందం చేసుకున్నట్లు వినిపిస్తుంది. మరి ఇందులో నిజమెంతో తెలియాలి. బన్నీ కి పాన్ ఇండియాలో మంచి మార్కెట్ ఉంది. బన్నీ బ్రాండ్ తోనే సినిమా మార్కెట్ అయిపోతుంది. పుష్ప ప్రాంచైజీ 2000 కోట్లకు పైగా వసూళ్లను సాధించిన సంగతి తెలిసిందే. అందులో రెండవ భాగమే 1800 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. నార్త్ మార్కెట్ లో వందల కోట్లు రాబట్టింది. మొదటి భాగం కూడా నార్త్ రీజియన్ లోనే భారీ వసూళ్లను రాబట్టింది. ఈసారి తమిళ్ డైరెక్టర్-ప్రొడక్షన్ హౌస్ కావడంతో తమిళ్ మార్కెట్ పై కూడా గట్టిగానే గురి పెట్టే అవకాశం ఉంది. ఈనెలాఖరుకల్లా ప్రాజెక్ట్ గురించి అధికారికంగా విషయాలు తెలిసే అవకాశం ఉంది.



కృతి శెట్టి రెడ్ డ్రెస్‌లో సొగసైనదిగా కనిపిస్తోంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com